నవతెలంగాణ 1
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
శనివారం 20 మే 2023

1.5కిలోల గంజాయి పట్టివేత



నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల పోలీస్ స్టేషన్ పరిధిలోని చుంచనకోట గ్రామ శివారులో గంజాయి డంప్ చేశారనే నమ్మదగిన సమాచారంతో పోలీసులు శుక్రవారం చుంచనకోట గుట్టలను గాలించగా.. గంజాయి తరలిస్తున్న అరవిందరెడ్డి, ప్రవీణ్ అనే ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు సీఐ సత్యనారాయణ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా పోలీస్ సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. 1.5 కిలోల గంజాయి దాని విలువ రూ.22 వేల 500 ఉంటుందన్నారు. ఇందులో ఆరుగురు పాల్గొనగా ఇద్దరిని అదుపులోకి తీసుకోగా, వంశీ,రాజేష్, రాజు, దినేష్ పరారీలో ఉన్నట్టు తెలిపారు. సమావేశంలో ఎస్ఐ యూ. భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.

వాలంటీర్లకు సర్టిఫికెట్ల అందజేసిన ఏసీపీ



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

అత్యవసర పరిస్థితుల్లో 24 అంశాలపై ఫస్ట్ రెస్పాండెంట్ ప్రథమ చికిత్స, సీపీఆర్, ఏఈడి పై కమిషనర్ కార్యాలయంలో శిక్షణ పొందిన వాలంటీర్లకు శుక్రవారం హుస్నాబాద్ ఏసీపి కార్యాలయంలో సర్టిఫికెట్లను ఏసీపీ సతీష్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శిక్షణ పూర్తి చేసుకున్న వాలంటీర్లు తమ బంధువులకు.. ప్రమాదాలు జరిగినప్పుడు ప్రథమ చికిత్స ఎలా చేయాలో అనే అంశాలు తెలియపరచాలని సూచించారు. ప్రజల ప్రాణాలు కాపాడడం ప్రతీ ఒక్కరి కర్తవ్యంగా పనిచేయాలన్నారు. రోడ్డు ప్రమాదం జరిగినప్పుడు సీరియస్‌గా దెబ్బలు కలిగిన వ్యక్తిని వెంటనే సంబంధిత హాస్పిటల్‌కు పంపించడం చాలా ముఖ్యమన్నారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ సిఐ ఎర్రల్ల కిరణ్, ఎస్ఐ మహేష్, కోహెడ ఎస్ఐ నరేందర్ రెడ్డి, అక్కన్నపేట ఎస్ఐ వివేక్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



వీవోఏల సమస్యలు తక్షణమే పరిష్కరించాలి

నవతెలంగాణ-గజ్వేల్

ఐకెపి వవీవోఏల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని.. లేని యెడల లేదంటే సెర్ప్ కార్యాలయం ముట్టడిస్తామని ఐకెపి వివోఏల సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షురాలు ఎస్వీ రమ అన్నారు. గజ్వేల్ పట్టణంలో జరుగుతున్న సమ్మెలో భాగంగా అంబేద్కర్ చౌరస్తాలో బతుకమ్మ ఆడారు. సందర్భంగా ఆమె ముఖ్యఅతిథిగా మాట్లాడుతూ హాజరై మాట్లాడుతూ.. రాష్ట్రంలో 18,000 మంది ఐకెపి వీవోలు పనిచేస్తున్నారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 28 జిల్లాల్లో 400 మండలాలకు పైగా ఐకెపి వివో ఎల్ సుమారు 15000 మందిపైగా సమ్మె చేస్తున్నారన్నారు. గత తొమ్మిది ఏండ్లుగా తెలంగాణ ప్రభుత్వం వేతనాలు పెంచుతుందని ఆలోచించి ఎలాంటి కార్యక్రమాలు చేయలేదని.. ప్రభుత్వ అధికారుల దృష్టికి, సెర్ప్ కార్యాలయం చుట్టూ, మంత్రుల దృష్టికి కొన్ని వందల సార్లు తిరిగినా.. సానుకూలంగా ఆలోచన రాలేదన్నారు. మంత్రులు పలు సందర్భాల్లో ఎన్నికల మీటింగ్లో వివోఏలకు జీతాలు పెంచుతామని ప్రకటించినప్పటికీ నేటి వారికి జీవోలు వెలువడ లేదన్నారు. కాబట్టి ప్రత్యాయం లేని పరిస్థితుల్లో కార్మికులు సమ్మె చేస్తున్నారన్నారు. రూ. 3900తో 33 రకాల పనులు చేయిస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వం బేషజాల పోకుండా యూనియన్‌తో చర్చలు జరపాలని డిమాండ్ చేశారు. కార్మికుల యొక్క న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కనీస వేతనాలు 26,000 అమలు చేయాలని భీమ సౌకర్యం అమలు చేయాలని సెరుపు ఉద్యోగులుగా గుర్తించాలని గుర్తింపు కార్డులు ఇవ్వాలని వ్యక్తిగత ఖాతాలలో జీతాలు వేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి గోపాలస్వామి, జిల్లా అధ్యక్షులు ఎల్లయ్య, ఉపాధ్యక్షురాలు కళావతి, బాలలక్ష్మి ఐకెపి వివో ఏలు ఎల్లస్వామి, రుక్మిణి, బిక్షపతి, నరసింహులు, శంకర్, రాజు, మల్లేశం, వెంకట చారి, లతా, లక్ష్మీ, రూప, రాధిక, మౌనిక, శ్రీలత, రేణుక తదితరులు పాల్గొన్నారు.



జోగిపేట : అందోల్ డివిజన్ కేంద్రంలో 33వ రోజు కొనసాగిన నిరసలో.. ఐకేపీ వీఓఏల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నగేష్ మాట్లాడుతూ.. ఐకేపీ వీ ఓ ఏ లు గత 33 రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్నా ప్రభుత్వం స్పందించక పోవడం సరి కాదన్నారు. వీఓఏలను సేర్ప్ ఉద్యోగులుగా గుర్తించి.. ఉద్యోగ భద్రత కల్పించాలని.. కనీస వేతనం రూ.26000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. పది లక్షల రూపాయల సాధారణ బీమా, ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ డివిజన్ కార్యదర్శి విద్యాసాగర్, ఐకేపీ వీఓఏల జిల్లా నాయకులు మల్లన్న ఆంజనేయులు లక్ష్మారెడ్డి, కిష్టయ్య నరేందర్, కుమారి అనిత, వీఓఏలు విజయ సునిత సువర్ణ లక్ష్మి కవిత అనిత రేణుక మానస, గోపాల్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

మందుబాబులకు నిలయం.. అంగన్వాడీ కేంద్రం

నవతెలంగాణ-వట్‌పల్లి



మండల పరిధిలోని కాదీరాబాద్ గ్రామంలో గల టూ నెంబర్ అంగన్వాడి కేంద్ర ఆవరణం మందుబాబులకు నిలయంగా మారింది. అంగన్వాడి కేంద్రం నెలరోజులుగా తెరుచుకోకపోవడంతో.. సెంటర్ ఆవరణం సాయంత్రం అయిందంటే మందు బాబులతో కిటకిటలాడుతుందని స్థానికులు మండి పడుతున్నారు. మందుబాబుల నిర్వాహకంపై సంబంధిత అంగన్వాడీ టీచర్ మిర్యాబి ఆయా సక్కుబాయికి సమాచారం ఇచ్చినప్పటికీ.. పట్టించుకోవడం లేద న్నారు. నెల రోజులుగా కేంద్రం తెరుచుకోలేకపోవడం వల్లనే ఆవరణం మొత్తం మద్యం బాటిల్లతో నిండిపోతున్నదని.. అంగన్వాడి నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అంగన్వాడి సెంటర్ లో జరుగుతున్న అవినీతి పట్ల కూడా ఎవరు పట్టించుకోవడం లేదని.. పై స్థాయి అధికారుల పట్ల గ్రామానికి చెందిన కాలనీవాసులు మండిపడుతున్నారు. అంగన్వాడి కేంద్రం మూతబడి నెల రోజులు అవుతున్న పర్యవేక్షణ అధికారులు ఏం చేస్తున్నారని ప్రశ్నిస్తున్నారు. సెంటర్ నిర్వాహకంపై కూడా మార్పు రాకుంటే కలెక్టర్ దృష్టికి తీసుకుపోతామని స్థానికులు హెచ్చరించారు.

అందుబాటులో జనుము విత్తనాలు

నవతెలంగాణ-న్యాల్‌కల్

ఖరీఫ్ సాగులో రైతులకు అవసరమైన జనుము విత్తనాలు మండలంలో పంపిణీకి సిద్ధంగా ఉన్నాయని మండల వ్యవసాయ అధికారి లావణ్య రైతులకు తెలిపారు. న్యాల్‌కల్ డీసీఎంఎస్ కేంద్రాల ద్వారా సోమవారం నుంచి పంపిణీ చేస్తామన్నారు. 400 బస్తాలు వచ్చాయని.. సబ్సిడీపై 40 కేజీల బస్తా ధర రూ.1224 గా ఉందన్నారు. అవసరమున్న రైతులు ఆధార్ కార్డు, పట్టా పాస్ పుస్తకం జిరాక్స్ తీసుకువచ్చి తీసుకెళ్లాలన్నారు.

ఉపాధి కూలీలకు మంచినీటి సౌకర్యం కల్పించాలి



నవతెలంగాణ-నారాయణఖేడ్

ఉపాధి హామీ కూలీలకు పని ప్రదేశాల్లో మంచినీటి సౌకర్యాన్ని తక్షణమే ఏర్పాటగు చేయాలని సీపీఐ డివిజన్ సహాయ కార్యదర్శి అశోక్ డిమాండ్ చేశారు. ఎండలు విపరీతంగా ఉన్నాయని.. దీంతో కూలీలు ఇబ్బందులు పడకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే అన్నారు. సీపీఐ నాయకులు జి ప్రవీణ్ కుమార్, బిఇసాక్ రాజు, పెంటయ్య ,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ-జహీరాబాద్



గ్రామ రెవెన్యూ సహాయకులను రెగ్యులర్ చేస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకోవడం ఎంతో హర్షించదగ్గ విషయమని యూనియన్ నాయకులు నాగరాజు అన్నారు. శుక్రవారం సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.

ఉపాధి హామి కూలీల సహపంక్తి భోజనాలు



నవతెలంగాణ-సదాశివపేట

ఉపాధి కూలీలందరూ శుక్రవారం సహపంక్తి భోజనాలు ఏర్పాటు చేసుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ పెద్దగొల్ల శ్రీహరి హజరయ్యారు. ఉపాధి కూలీల సాదక బాదకాలు తెలుసుకొని.. కొందరికి డిమాండ్ రావడం లేదని తెలపడంతో సమస్యని జిల్లా పిడి దృష్టికి తీసుకువెళ్తామన్నారు. అదేవిధంగా ఎండలు ఎక్కువగా ఉన్నందునా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. తరువాత అందరితో కలిసి భోజనాలు చేసి స్వయంగా వడ్డించారు. కార్యక్రమం దిగ్విజయంగా పూర్తి చేసిన సంధర్భంగా గ్రామ సెక్రటరీ బస్వరాజ్, ఉపసర్పంచ్ సుభాష్, ఫీల్డ్ అసిస్టెంట్ నవేందర్, సహాయకులు శ్రీశైలం గార్లను సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధీహామి కూలీలు, గ్రామ ప్రజలు, యువకులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు..

ఉరేసుకుని మహిళ ఆత్మహత్య

నవతెలంగాణ-న్యాల్‌కల్

జీవితంపై విరక్తి చెంది ఓ మహిళ ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నది. ఈ ఘటన న్యాల్‌కల్ మండలం కాకిజన్వాడ గ్రామంలో జరిగింది. హద్నూర్ పోలీసుల గ్రామస్తులు తెలిపిన ప్రకారం..చాకలి సంతోష అనే మహిళ జీవితంపై విరక్తి చెంది.. ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది. కాగా మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జహీరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి తరలించారు. మృతురాలి తల్లి కమలమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు హద్నూర్ ఎస్ఐ వినయ్ కుమార్ తెలిపారు.

రోడ్లపై అన్నదాతల ఆవేదన

- ధాన్యం కొనుగోలు చేయాలంటూ.. చేసిన ధాన్యాన్ని రైస్ మిల్లులకు పంపాలంటూ
- నర్సాపూర్, చేగుంట, తూప్రాన్‌లో రోడ్డెక్కిన రైతన్నలు
- గంటల తరబడి రాస్తారోకో, ఆందోళన
- స్తంభించిన ట్రాఫిక్
- పలువురి అధికారుల హామీలతో విరమణ



నవతెలంగాణ-నర్సాపూర్

కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలంటూ వివిధ గ్రామాలకు చెందిన రైతులు శుక్రవారం నర్సాపూర్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో ధాన్యాన్ని తగలబెట్టి.. చావు డప్పుకొడుతూ పాటు రాస్తా రోకో, ధర్నా నిర్వహించారు. రెండు గంటల పాటు నిరసన చేపట్టడంతో ఎక్కడి వాహనాలు అక్కడే నిలిచిపోయాయి .ఈ విషయం తెలుసుకున్న ఎస్సై శివకుమార్ సిబ్బందితో కలిసి ఘటనా స్థలానికి చేరుకుని రైతులకు నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. కాగా కలెక్టర్ వచ్చి ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని హామీ ఇచ్చేంతవరకు కదిలేది లేదని రోడ్డుపై బైఠాయించారు. దీంతో ఆందోళనకారులను పోలీసులు అరెస్టు చేసే ప్రయత్నం చేయగా.. ముఖ్యమంత్రి కేసీఆర్ డౌన్‌డౌన్ అంటూ నినాదాలు చేస్తూ రోడ్డుపైనే బైఠాయించారు. దీంతో తహసీల్దార్ ఆంజనేయులుకు ఎస్సై సమాచారం అందించగా.. ఆయన ఘటనా స్థలానికి వచ్చి.. కలెక్టర్‌తో మాట్లాడి కచ్చితంగా సమస్యను తీరుస్తామని హామీ ఇవ్వడంతో రైతులు ధర్నా విరమించారు.

కాగా రైతుల నిరసనకు కాంగ్రెస్, బీజేపీ నాయకులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా టీపీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఆంజనేయులు గౌడ్, బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ వల్దాస్ మల్లేష్ గౌడ్, బీజేపీ రాష్ట్ర నాయకులు రఘువీరారెడ్డి మాట్లాడుతూ.. రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని తీసుకు వెళ్లేందుకు లారీలు రాక కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం బస్తాలు కుప్పలుగా పేరుకుపోతున్నాయన్నారు. దీంతో రైతులు రోజుల తరబడి కొనుగోలు కేంద్రాల వద్ద పడిగాపల కాస్తూ ఇబ్బందులు పడుతున్నారన్నారు. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు రైస్ మిల్లర్లు కుమ్మక్కై ఒక్క ధాన్యం బస్తాపై తరుగు పేరిట 8 కేజీలు తీస్తున్నారన్నారు. వెంటనే అధికారులు స్పందించి తరుగు తీస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. లేకుంటే రైతుల పక్షాన పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్, బీజేపీ పార్టీల నాయకులు. మల్లేశం ,అశోక్ గౌడ్, సురేష్ నాయక్, యాదగిరి ,బాల్రాజ్, రైతులు ఉన్నారు.

మిల్లులకు తరలించాలంటూ..

నవతెలంగాణ/తూప్రాన్ రూరల్(మనోహరాబాద్)

ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తరలించి నెల రోజులు గడుస్తున్నా.. మిల్లులకు తరలించకపోవడంతో రైతులు రోడ్డుక్కి నిరసన తెలిపారు. ఈ ఘటన రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రాతినిధ్యం వహిస్తున్న తూప్రాన్‌లో జరిగింది.

తూప్రాన్ మున్సిపల్ పరిధిలో పీఏసీఎస్, ఐకేపిల ద్వారా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసింది. అయితే ధాన్యాన్ని కోనుగోలు చేసినప్పటికీ.. లారీలు అందు బాటులో లేవంటు ధాన్యాన్ని కేంద్రాల వద్దే ఉంచారు. దీంతో ధాన్యం మొత్తం మొలకలు వచ్చే పరిస్థితి నెలకొన్నదని రైతులు రోడ్డుపైకి వచ్చి నిరసన తెలిపారు. గత నెల రోజుల క్రితం ఏర్పాటు చేసి కేంద్రాల నుంచి కేవలం ఒక్క లారీ ధాన్యాన్ని మాత్రమే తరలించారని రైతులు మండిపడ్డారు. కాగా ఈ విషయమై తూప్రాన్ తహసీల్దార్ జ్ఞాణజ్యోతిని రైతులు కోరగా.. లారీలు అందుబాటులో లేవని.. మీరు మంత్రిని, ముఖ్యమంత్రిని కలిసినా సరే అంటూ నిర్లక్ష్యంగా సమాధానం చెప్పారన్నారు. అలాంటి తహశీల్దార్‌పై చర్యలు తీసుకుని వెంటనే సస్పెండ్ చేయాలంటూ రైతులు డిమాండ్ చేశారు. పండించిన ధాన్యాన్ని రోడ్డుపై తగలబెట్టి నిరసరన తెలిపినా.. రెవెన్యూ అధికారుల నుంచి ఏమాత్రం స్పందన లేకపోవడంతో రైతులు మరింత ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి నియోజకవర్గంలోనే రైతులకు న్యాయం జరగడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తూప్రాన్ ఎస్ఐ సురేష్ కుమార్ ఘటనా స్థలానికి చేరుకుని.. రైతులను సముదాయించారు. దాంతో వెంటనే ఆర్ఐ నాగరాజు లారీలను తీసుకువచ్చి ధాన్యాన్ని తరలిస్తున్నట్టు తెలపడంతో రైతులు శాంతించి ఆందోళన విరమించారు.

సకాలంలో లారీలు రాక ఇబ్బంది..

నవతెలంగాణ-చేగుంట

మండలంలోని మక్కారాజుపేట, పులిమామిడి, ఇబ్రహీంపూర్ గ్రామాల రైతులు మక్క రాజుపేట టు గజ్వేల్ వెళ్లే రహదారి పై గంటల తరబడి ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. ఎన్నో ప్రభుత్వాలు మారిన పాలకులు మక్క రాజుపేట, పులిమామిడి గ్రామాల్లో ఐజేపి, పిఎసిఎస్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాల వద్ద వేల సంచులు, ధాన్యం సంచులు నింపి, తూకానికి సిద్ధంగా ఉన్నప్పటికీ.. సకాలంలో లారీలు రాక ఇబ్బందులు పడుతున్నట్టు రైతులు తెలిపారు. కొనుగోలు కేంద్రాల ప్రారంభమై నేటికీ సుమారు నెల రోజులు గడుస్తున్నా. కొనుగోలు కేంద్రాల వద్ద రెండు మూడు లారీలు లోడు అయిన పాపాన పోలేదంటూ వాపోయారు. రైతులు మండుటలను సైతం పక్కనపెట్టి రోడ్లపై ధర్నా రాస్తారోక చేసినా అధికారులు ప్రజాప్రతినిధులు, పట్టించుకున్న పాపాన పోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎలక్షన్ లో టైం లో మేము మీకు ఉన్నామంటూ రైతులకు భరోసా కల్పిస్తామంటూ ఓట్లు వేసుకొని గెలిచి కద్దెనెక్కినాక రైతులను పట్టించుకున్న పాపాన పోతలేరని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాగా ఓపిక నశించి ధాన్యం తగలబెట్టి నిరసనలు వ్యక్తం చేస్తున్నా.. అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందిం చకపోవడం చాలా బాధాకరమని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.

'అరుగాలం కష్టపడి పండించాం. ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని కంటికి రెప్పాలే పంటను కాపాడుకున్నాం. వర్షం ధాటికి చాలా వరకు పంట దెబ్బతిన్నది. దీంతో మిగిలిన కాసింత పంటను కోసి.. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చాం. రోజులు గడుస్తున్నా కొనుగోలు చేయట్లేదు. ఇటీవలే కురిసిన వర్షాలకు చాలా మంది రైతుల ధాన్యం తడిసిముద్దయింది. అయినప్పటికీ కొనుగోళ్లలో వేగం పెంచలేదు. ధాన్యం సంచుల్లో నింపి తూకానికి సిద్ధంగా ఉన్నప్పటికీ.. లారీల రాకపోవడంతో కేంద్రాల్లోనే ఉంటున్నది. ఉన్నటుండి మారుతున్న వాతావరణ పరిస్థితుల దృష్ట్యా.. భయాందోళనకు గురికావాల్సి వస్తుంది. కొన్ని చోట్ల ధాన్యం తూకం వేసినప్పటికీ.. రైస్ మిల్లులకు తరలించకపోదంతో కొనుగోలు కేంద్రాల్లోనే నెల రోజులుగా ఉంటున్నది. దీంతో వడ్లు మొలకెత్తే ప్రమాదం ఉన్నది. కాబట్టి వెంటనే వడ్లను కొనుగోలు చేయాలి.' అంటూ రైతన్న రోడ్డెక్కాడు. ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ ఆందోళన బాట పట్టాడు. శుక్రవారం నర్సాపూర్, చేగుంట, తూప్రాన్ ప్రాంతాల్లో గంటల తరబడి రహదారులపై అన్నదాతలు తమ ఆవేదన వ్యక్తం చేశారు. ధాన్యం కాల్చుతూ.. చావుడప్పు కొడుతూ తమ నిరసన తెలిపారు. అధికారుల హామీలతో ఆందోళన విరమించారు.'







నకిలీ విత్తన రహిత జిల్లాగా రూపొందించాలి

నవతెలంగాణ-సంగారెడ్డి

జిల్లాను నకిలీ విత్తన రహిత జిల్లాగా రూపొందించాలని, అందుకు విత్తన డీలర్లు జిల్లా యంత్రాంగానికి, రైతులకు సహకరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ కోరారు. శుక్రవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో వ్యవసాయ అధికారులు, విత్తన ఎరువులు, పురుగుమందుల డీలర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. వ్యవసాయ రంగానికి రైతుల శ్రేయస్సుకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తుందని, రైతులకు ఎలాంటి నష్టం జరిగినా ప్రభుత్వం సహించబోదన్నారు. జిల్లాలో నకిలీ విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు ఉండరాదని స్పష్టం చేశారు. చెక్ పోస్టుల వద్ద గట్టి నిఘా ఏర్పాటు చేశావని, ఎట్టి పరిస్థితుల్లోనూ ఎక్కడినుండి కూడా అనా థరైజ్ విత్తనాలు, పురుగు మందులు రాకూడదని, అమ్మ కూడదన్నారు. రైతులు నకిలీ విత్తనాలు కొనుగోలు చేసి మోసపోకుండా అవగాహన కల్పించాలన్నారు.వ్యవసాయ విస్తరణ అధికారులు ఏఈఓ ధ్రువీకరించిన విత్తనాలు మాత్రమే కొనేలా చూడాలని సూచించారు. కల్తీ విత్తనాలు లేకుండా నాణ్యమైన విత్తనాలు రైతులకు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలన్నారు.నకిలీ విత్తనాల చలామ ణిని ఏవోలు, ఏఈఓలు పోలీస్ శాఖ అధికారుల కోఆర్డి నేషన్‌తో కంట్రోల్ చేయాలన్నారు. జిల్లాలో పత్తి సాగు ఎకు వగా అవుతుందని, పత్తి విత్తనాలు మహారాష్ట్ర కర్ణాటక నుండి రాకుండా నిఘా పెట్టాలని సూచించారు. హెచ్ టి కాటన్ విత్తనాను కానరాదని రైతులకు అవగాహన కల్పిం చాలని వ్యవసాయ అధికారులకు సూచించారు. ధ్రువీ కరించిన నాణ్యమైన విత్తనాలు మాత్రమే డీలర్లు అమ్మాలని, అలాగే తమ షాపులో ఏఏ విత్తనాల స్టాక్ ఉన్నది, తమ లైసెన్స్ ను డిస్ప్లే చేయాలని సూచించారు. రిజిస్టర్ లను ప్రా పర్‌గా నిర్వహించాలని, తమ ఆథరైజ్డ్ పరిసరాలలోనే విత్త నాలు, ఎరువులు అమ్మాలని సూచించారు. అమ్మిన విత్త నాలు, ఎరువులు, పురుగు మందులకు సంబంధించిన వివ రాలు నమోదు చేయాలన్నారు. ఒకే లైసెన్సుతో పలుచోట్ల వ్యాపారం చేయడం నేరమన్నారు. జిల్లా, డివిజన్, మండల స్థాయిలో టాస్క్ ఫోర్స్ టీం లను ఏర్పాటు చేశా మన్నారు. నిబంధనలు పాటించాలని, లైసెన్స్ నిబంధనలు తెలుసు కోవాలని సూచించారు. అనాథరైజ్డ్ వ్యక్తుల నుండి విత్తనాలు, పురుగు మందులను కొనుగోలు చేయవద్దని హెచ్చరించారు. ఏఈఓలు, ఏఓలు తమ పరిధిలోని విత్తనాల విక్రయ షాపులను తనిఖీ చేయాలన్నారు. నకిలీ విత్తనాలు అమ్ముతున్నట్లు గుర్తిస్తే వెంటనే నిబంధనల మేరకు చర్యలు చేపట్టాలని సూచించారు.వ్యవసాయ అధికారులు రైతులకు అన్నివేళలా అందుబాటులో ఉండి అవసరమైన సలహాలు సూచనలు చేయాలన్నారు. రైతులు నష్టపోకుండా నకిలీ విత్తనాలు పురుగుమందులు చలామణి కాకుండా అన్నివేళలా అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. ఏ విత్తనాలు మంచివి ఏ భూముల్లో ఎలాంటి పంటలు పండుతాయి, ఏ మోతాదులో ఎరువులు వేయాలి, ఏ ఎరువులు వేయాలన్న వివరాలను స్పష్టంగా వ్రాసి రైతులకు తెలిసే విధంగా రైతు వేదికలలో ప్రదర్శించాలని ఏఈఓలకు సూచించారు.



జిల్లా ఎస్పీ రమణ కుమార్ మాట్లాడుతూ.. జిల్లాలో నకిలీ విత్తనాలు, పురుగు మందుల చలామణి జరక్కుండా ఉక్కు పాదం మోపాలన్నారు. జిల్లాలో ఎక్కడైనా నకిలీ, నాసి రకం విత్తనాలు, నకిలీ ఎరువులు, పురుగు మందులు చలామణి అవుతున్నట్లు తెలిస్తే వెంటనే సమాచారం అందించి సహ కరించాలన్నారు. నకిలీ విత్తనాలు అమ్ముతున్న వారిపై పిడి యాక్ట్‌లో కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వీరారెడ్డి, డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్, డీఎస్పీలు, వ్యవసాయ శాఖ జెడి నరసింహారావు, సివిల్ సప్లై డిఎం సుగుణ భాయ్, డీఎస్ఓ వనజాత, విత్తన ఎరువుల డీలర్లు, ఏడిఏలు, ఏఓలు పాల్గొన్నారు.



సంపూర్ణ అంధత్వ నిర్మూలనకే కంటివెలుగు

నవతెలంగాణ-జహీరాబాద్

మారుమూల గ్రామాల్లోని ప్రజలు సైతం ఉచితంగా నాణ్యమైన కంటి వైద్యాన్ని పొంది.. సంపూర్ణ అంధత్వ నిర్మూలన సాధించడమే లక్ష్యంగా కంటి వెలుగు కార్యక్రమానికి సీఎం కేసీఆర్ శ్రీకారం చుట్టారని మాజీ కౌన్సిలర్, బీఆర్ఎస్ నాయకులు నామ రవికిరణ్ అన్నారు. జహీరాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 14వ వార్డులో గల వాసవి కళ్యాణ మండపంలో కొనసాగుతున్న ఉచిత కంటి పరీక్ష శిబిరాన్ని శుక్రవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఈ శిబిరాల్లో ఉచితంగా పరీక్షలు చేయడమే కాకుండా.. ఉచితంగా మందులు, అవసరమున్న వారికి కండక్లద్దాలను కూడా అందజేస్తారన్నారు. ప్రజల శ్రేయస్సు కోరి ఇంతటి చక్కటి కార్యక్రవ మాన్ని నిర్వహిస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి కేసీఆ ర్‌కి, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావుకి కృతజ్ఞతలు తెలిపారు.

సుందరయ్య జీవితం నేటి తరానికి ఆదర్శం

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు చుక్క రాములు
- సుందరయ్య ఆశయ సాధన కోసం కృషి చేద్దాం : సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లికార్జున్
- ఘనంగా సుందరయ్య వర్ధంతి కార్యక్రమాలు





నవతెలంగాణ-సంగారెడ్డి

పుచ్చలపల్లి సుందరయ్య జీవితం నేటి తరానికి ఆదర్శమని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు చుక్క రాములు అన్నారు. సంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పుచ్చలపల్లి సుందరయ్య 38వ వర్ధంతిని స్థానిక కేవల్ కిషన్ భవన్‌లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా చుక్క రాములు మాట్లాడుతూ.. పుచ్చలపల్లి సుందరయ్య అందరికీ ఆదర్శవంతమైన నాయకుడన్నారు. భూస్వామ్య కుటుంబంలో పుట్టి పెరిగిన సుందరయ్య తన చిన్నతనంలోనే భూస్వామ్య విధా నాలను వ్యతిరేకిస్తూ పేదలు, వ్యవసాయ కార్మికుల, కూలీలతో కలిసి పోరాడారు. నాటి సమాజంలో దళితులపై కొనసాగు తున్న సామాజిక వివక్షను రూపుమాపడం కోసం దళితవాడల్లో సహపంక్తి భోజనాలు ఏర్పాటు చేసి కులవ్యవస్థ, అసమానతలకు వ్యతిరేకంగా పోరాటం నిర్వహించడన్నారు. నేటి రాజకీయాల్లో పదవులపై ఆశ తప్ప ప్రజల సంక్షేమం కోసం పని చేసే పరిస్థితి లేదన్నారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దేశ ప్రజల ప్రయో నాలను కార్పొరేట్ సంస్థలకు తాకట్టు పెడుతున్నదన్నారు. తమ రాజకీయ ప్రయోజనాల కోసం బీజేపీ వివిధ సందర్భాల్లో మత ఉద్రిక్తతలను రెచ్చగొడు తోందన్నారు. ప్రజల్లో అభద్రతాభావం సృష్టించేబీజేపీ యత్నాలను తిప్పికొట్టాలని ప్రజలకు పిలుపుని చ్చారు. రాబోయే రోజుల్లో బీజేపీ కార్పొరేట్ అనుకూల మతోన్మాద విధానాలపై సుందరయ్య స్ఫూర్తితో పోరాడాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు, కార్యదర్శివర్గ సభ్యులు బి.మల్లేశం, నాయకులు నర్సి ంహులు, బాగారెడ్డి, యాదవరెడ్డి, యాదగిరి, అశోక్, కృష్ణ, బాలరాజు, నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

పుచ్చలపల్లి సుందరయ్య ఆశయ సాధన కోసం కృషి చేయాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లికార్జున్ పిలుపునిచ్చారు. శుక్రవారం పుచ్చలపల్లి సుందరయ్య 38వ వర్ధంతి సందర్భంగా సీఐటీయూ ఆధ్వర్యంలో జిల్లా కార్యాలయం సుందరయ్య భవన్లో నిర్వహించారు. సుందరయ్య చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మల్లికార్జున్ మాట్లాడుతూ.. కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాతలలో ప్రముఖుడు అని అన్నారు. అసలు పేరు పుచ్చలపల్లి సుందరరామిరెడ్డిలోని రెడ్డి అనే కులసూచికను తొలగించుకున్నాడని కొనియాడారు. సహచరులు పుచ్చలపల్లి సుందరయ్యను 'కామ్రేడ్ పి.ఎస్.' అని పిలిచే వారని అన్నారు. సుందరయ్య మార్క్సిస్ట్ పార్టీ నిరాడంబరతతో ఆదర్శ జీవితం గడిపాడు అని అన్నారు. స్వాతంత్ర్య సమరంలోని అనేక ఉద్యమాల్లో పాల్గొని జైలు జీవితాన్ని అనుభవించిన వ్యక్తి అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై సుందరయ్య పోరాట స్ఫూర్తితో ఉద్యమం చేయాలని పిలుపుని చ్చారు. ఆయన ఆశ సాధనకు పురంకితమైతామని ప్రతిన బూనారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక మతో న్మాద పాసిస్టు వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ప్రజలను సంఘటితం చేసి పోరు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి జి. సాయిలు, సీఐటీయూ నాయకులు రాజిరెడ్డి, సురేష్, భాగ్యలక్ష్మి, సుజాత, కవిత, సత్యనారాయణ, దత్తు, సుమలత తదితరులు పాల్గొన్నారు.



సిద్దిపేటఅర్బన్ : కష్టజీవుల రాజ్యం కోసం, పీడిత ప్రజల విముక్తి కోసం అనునిత్యం పోరాడిన గొప్ప త్యాగశీలి అమరజీవి పుచ్చలపల్లి సుందరయ్య జీవితం యువతకు ఆదర్శం కావాలని సీపీఐ(ఎం) సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి పిలుపునిచ్చారు. పుచ్చలపల్లి సుందరయ్య 38వ వర్ధంతి సభను శుక్రవారం సిద్దిపేట సీపీఐ(ఎం) కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆముదాల మల్లారెడ్డి మాట్లాడుతూ.. పేద ప్రజల కోసం తన సొంత భూమిని పంచిన గొప్ప వ్యక్తి సుందరయ్య అని అన్నార. పెట్టుబడిదారి వ్యవస్థపై కార్మికుల ఉద్యమంపై ఎన్నో పోరాటాలు నిర్వహించిన పోరాటయోధులు సుందరయ్యను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ సభలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కాముని గోపాలస్వామి, శశిధర్, సీనియర్ నాయకులు నక్కల యాదవ రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు చొప్పరి రవికుమార్, సింగిరెడ్డి నవీన, నాయకులు జాలిగపు శిరీష, మామిడాల కనకయ్య, ఎంపిటిసి మంజులత, కర్రోల్ల నవీన్, కొండం సంజీవ్, చెప్యాల సంతోష్, బాలమని,రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హవేలీఘనపూర్ : సమాజంలో వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాటం చేసిన గొప్ప వ్యక్తి పుచ్చలపల్లి సుందరయ్య అని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కే మల్లేశం అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని శమ్నాపూర్, బ్యాతోల్ గ్రామాలలో పుచ్చలపల్లి సుందరయ్య 38వ వర్ధంతిని ఘనంగా ఉపాధి కూలీలతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లేశం ఆధ్వర్యంలో హవేలీ ఘనపూర్ మండలం శమ్నాపూర్, బ్యాతోల్ గ్రామాల్లో ఓవర్ ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ.. సుందరయ్య దక్షిణ భారత దేశంలో కమ్యూనిస్టు పార్టీని నిర్మించి, యావత్ భారతదేశాన్ని ప్రపంచ దేశాలు గుర్తించే విధంగా వెట్టి చాకిరి విముక్తి కోసం సమ సమాజం కోసం సమాజంలో అనేక ఉద్యమాలు చేసిన వ్యక్తి అని కొనియాడారు. సుందరయ్య ఆశయ సాధన మా లక్ష్యం అని భవిష్యత్తులో కూలి పెంచాలి, భూమి పంచాలి అనే నినాదంతో ఉద్యమాలు చేపడతావన్నారు. ఉద్యమాలే సుందరయ్య నిజమైన నివాళి అన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు నాగమణి, జిల్లా కమిటీ సభ్యులు భీమేష్, దశరథం, సత్తయ్య, పోచయ్య, శీను, బాబు, రాజమణి, మంజుల పాల్గొన్నారు.



హవేలీఘనపూర్



జోగిపేట : జోగిపేటలో పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి ఘనంగా నిర్వహించారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి సాయిలు, డివిజన్ కార్యదర్శి విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.



ఆత్మ రక్షణ కోసం కరాటే ఉపయోగం

నవతెలంగాణ-సంగారెడ్డి



ఆత్మ రక్షణ కోసం కరాటే ఎంతో ఉపయోగపడుతుందని ఉమ్మడి మెదక్ జిల్లా డీసీసీబీ వైస్ చైర్మెన్ పట్నం మాణిక్యం అన్నారు. సంగారెడ్డి పట్టణం మహిళా డిగ్రీ కాలేజ్‌లో శుక్రవారం విద్యార్థినులకు మాస్టర్ మల్లేశం నిర్వహించిన బ్లాక్ బెల్ట్ ట్రైనింగ్ క్యాంప్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పట్నం మాణిక్యం హాజరై మాట్లాడారు. కరాటే ఆత్మరక్షణ కోసం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. క్రమశిక్షణ, ఆత్మస్థైర్యం నింపుతుందన్నారు. అనంతరం శిక్షణ పొందిన విద్యార్థులకు పట్నం మాణిక్యం ఫౌండేషన్ ద్వారా సర్టిఫికెట్స్, మెమొంటోస్ అందజేశారు. విద్యార్థుల ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, కరాటే ట్రైనర్ మాస్టర్ మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి దంపతుల వివాహ వార్షికోత్సవ వేడుకలు

నవతెలంగాణ-పటాన్‌చెరు



పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి యాదమ్మ దంపతుల వివాహ వార్షికోత్సవ వేడుకలను శుక్రవారం ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానుల కోలహాలం మధ్య ఘనంగా జరుపుకున్నారు. నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నియోజ కవర్గ వ్యాప్తంగా పలుచోట్ల సేవా కార్యక్రమాలు నిర్వహిం చారు. నియోజకవర్గ ప్రజల ఆశీస్సులతో పటాన్ చెరును మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకుని వెళ్తానని ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి తెలిపారు.

గీతంలో జాతీయ పరిశోధనా సింపోజియం

నవతెలంగాణ-పటాన్‌చెరు

ఆర్కిటెక్చర్ లో పరిశోధనను పెంపొందించడానికి జూలై 20-21 తేదీలలో 'విద్యార్థుల కోసం నేషనల్ రీసెర్చ్ సింపోజియం'ను గీతం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ హైదరాబాద్ నిర్వహించనుంది. ఈ విషయాన్ని సదస్సు నిర్వాహకురాలు ప్రొఫెసర్ కుర్రి శ్రీ స్రవంతి శుక్రవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. కళ, వాస్తుశిల్పం ద్వారా నగరాల గుర్తింపుబీ నిర్మాణ సంస్కృతి, వారసత్వ నిర్వహణ, పర్యావరణ సామర్థ్యం, స్థిరమైన భవిష్యత్తుబీ సమకాలీన నిర్మాణ పద్ధతులు, వాస్తుశిల్పంలో వైవిధ్యం వంటి ఇతివృత్తాలతో ఈ సింపోజియం నిర్వహించనున్నట్టు ఆమె వివరించారు. ఆసక్తి ఉన్నవారు, జూన్ 12వ తేదీలోగా పరిశోధనా పత్రాలను సమర్పించాలనిబీ వాటిపై వ్యాఖ్య లేదా ఆమోదాన్ని జూలై 1వ తేదీలోగా తెలియజేస్తాయని, తుది సమర్పణ జూలై 10వ తేదీగా చేయాలని నిర్వాహకురాలు స్పష్టీకరించారు. బీఆర్క్ ఎంఆర్క్, పీహెచ్డి చేస్తున్న విద్యార్థులు ఈ సింపోజియంలో పాల్గొనడానికి అర్హులని, ఇందులో పత్ర సమర్పణ చేసేవారికి ఉచిత వసతితో పాటు 3-ఏ/సీ రైల్లు టిక్కెట్లు ఇస్తామని ఆమె తెలిపారు. ఇతరత్రా వివరాల కోసం spaul@gitam.eduకు ఈ-మెయిల్ చేయాలని సూచించారు.

వీఆర్ఏల పోరాట ఫలితమే రెగ్యులరైజేషన్

నవతెలంగాణ-సంగారెడ్డి

వీఆర్ఏల పోరాట ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వం రెగ్యులరైజేషన్ చేసిందని.. సానుకూలంగా స్పందించి పరిష్కరించిన రాష్ట్ర ప్రభుత్వం పట్ల సీఐటీయూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బి. మల్లేష్, జి. సాయిలు హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా సుదీర్ఘకాలం నిరవధిక సమ్మె, ఆందోళన, పోరాటాలతో సాగిన వీఆర్ఏల ఉద్యమం పట్ల ప్రభుత్వం సాను కూలంగా స్పందించడం హర్షణీయమన్నారు. పోరాటం చేసి విజయం సాధించిన వీఆర్ఏలకు అభినందనలు తెలిపారు.

ఘనంగా సాల్మోన్‌మోన్‌రెడ్డి జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-సంగారెడ్డి



సెయింట్ ఆంథోనీస్ విద్యాసంస్థల అధినేత ఈ.సాల్మోన్‌రెడ్డి డెబ్బై వసంతాల జన్మదిన వేడుకలను శుక్రవారం సంగారెడ్డి పట్టణంలోని స్థానిక శాంతినగర్ సెయింట్ ఆంథోనీస్ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. సెయింట్ ఆంథోనీస్ పాఠశాల ప్రిన్సిపాల్ ఈ.కరుణాకర్ రెడ్డి డైరెక్టర్‌కి శాలువా కప్పి, పూలదండతో సన్మానించారు. ఈ సందర్భంగా సాల్మోన్ రెడ్డి మాట్లాడుతూ.. ఇలా అందరు కలిసి సన్మానం చేయడం తమకెంతో ఆనందంగా ఉందన్నారు. తన మను మరాలు సన్నిత పుట్టినరోజు కూడా ఈరోజే కావడంతో చాలా సంతోషంగా ఉన్న దన్నారు. పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన ప్రతీ ఒక్కరికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఈ.అరుణారెడ్డి, అడ్మినిస్ట్రేటివ్ హెడ్ ఈ.జయబాల రెడ్డి, అకాడమిక్ డైరెక్టర్ ఈ.విజయకుమార్ రెడ్డి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఘనంగా టీపీసీసీ ఉపాధ్యక్షుడి జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-నారాయణఖేడ్

టీపీసీసీ ఉపాధ్యక్షులు డా.పట్లోల సంజీవరెడ్డి జన్మదిన వేడుకలను శుక్రవారం ఘనంగా జరిపారు. ఖేడ్ మాజీ ఎమ్మెల్యే పి.కిష్టారెడ్డి స్వగృహంలో పిఎస్ఆర్‌కి శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానం చేసి స్వీట్ తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ముదిరాజ్ శంకర్, తాలూ కా ముదిరాజ్ సంగం అధ్యక్షులు, గుండెరావ్ పాటిల్, విఠల్‌రావు పాటిల్, సర్పం చ్‌లు, అంజిరెడ్డి పీఏసీఎస్ వైస్ చైర్మెన్, బీంరావ్ నాయక్, అడ్వకేట్ ఓయూ జేఏసీ నేత, మాజీ సర్పంచ్‌లు ఈశ్వరప్ప, నాయక్ కృష్ణ, శ్రీకాంత్, బి రాజు చందర్ పాటిల్ నాయకులు తదితరులు పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

కుల వృత్తిదారులకు రూ.లక్ష ఆర్థిక చేయూత పట్ల హర్షం

నవతెలంగాణ-సంగారెడ్డి



కుల వృత్తిదారులకు ఒక్కొక్కరికి లక్ష రూపాయల ఆర్థిక చేయూత ఇవ్వాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయిం చినందుకు నాయీ బ్రాహ్మణ యూత్ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీశైలం హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి కేసీఆ ర్‌కి ప్రత్యేక కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలిపారు. కులవృత్తులకు మరిన్ని పథకాలు తీసుకొచ్చి వారి కుటుంబాలను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. వెంటనే అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు.

మండలంలో ముమ్మురంగా శానిటేషన్ పనులు



నవతెలంగాణ-వట్‌పల్లి

మండలంలో అన్ని గ్రామాల్లో శానిటేషన్ పనులు ముమ్మరంగ కొన సాగుతున్నాయి. శుక్రవారం శాని టేషన్ పనుల్లో భాగంగా మూడోరోజు ఎంపీడీవో జగదీశ్వర్, ఎంపీఓ యూసుబ్ గొర్రెకల్ గ్రామంలో కొనసాగుతున్న శానిటేషన్ పనులను పరిశీలించారు. ప్రభుత్వ ఆదేశాలతో వారం రోజులపాటు శానిటేషన్ వారోత్సవాలను పురస్కరించుకొని గ్రామ గ్రామాన కొనసాగుతున్న పనులతో సస్యశ్యా మలంగా మార్చుకోవాలని ఎంపీడీవో జగదీశ్వర్ గ్రామపంచాయతీ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నవనీత సుభాష్ గౌడ్ గ్రామ కార్యదర్శి పుల్లయ్య పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి నష్ట పరిహారం అందజేత

నవతెలంగాణ-హత్నూర



మండల పరిధిలోని దౌల్తాబాద్ గ్రామానికి చెందిన మంగాపురం పోచయ్య, ఎల్లమ్మ దంపతుల నివాస గృహం ఇటీవలే ప్రమాదవశత్తు కాలి పోయింది. దీంతో బాధిత కుటుంబానికి తహసీల్దార్ కార్యాలయంలో పద్మావతి, ఆర్ఐ శ్రీనివాస్ శుక్రవారంరూ.7900 అందజేశారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ.. వేసవి కాలంలో పూరిగుడిసెలో వ్యక్తులు ఎలక్ట్రిసిటీ, గ్యాస్ సిలిండర్‌తో జాగ్రత్త ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కంప్యూటర్ ఆపరేటర్ ప్రభు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నూతన డిప్యూటీ తహసీల్దార్‌కు సన్మానం



నవతెలంగాణ-న్యాల్‌కల్

ఆర్డీఓ కార్యాలయం నుంచి బదిలీపై మండలానికి వచ్చిన నూతన డిప్యూటీ తహసీల్దార్ మునిరోద్దీన్‌ను న్యాల్కల్ మండల ఉప సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు షబ్బీర్ ఖాన్ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.

సందర్శకులతో కిక్కిరిసిన ఆలయాలు

నవతెలంగాణ-న్యాల్కల్



అమావాస్యం శుక్రవారం కావ డంతో మండలంలోని ఆలయాలు భక్తు లతో కిక్కిరిసిపోయాయి. ఎంతో పవి త్రంగా భావించే అమావాస్య శుక్రవారం రోజున మరియంపూర్ శ్రీ వీరభద్రేశ్వర ఆలయానికి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామి వారిని పూలతో అలంకరించారు. చాల్కి సాయిబాబా ఫర్టి లైజర్ ప్రొఫెసర్ అశోక్ యాదవ్ రుద్రా భిషే కంతో ప్రత్యేక పూజలు చేసి నైవేద్యాలు సమర్పించారు. ఆలయానికి వచ్చిన భక్తు లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్నదాన ప్రసాదం ఏర్పాటు చేశారు. నెలకు ఒకరోజు అమావాస్య రావడంతో వివిధ సమీప గ్రామాల పట్టణాల భక్తు లు, ప్రజలు వచ్చి ఆలయాల్లో హారతి అభిషేకలతో ప్రత్యేక పూజలు చేశారు.

సామాజిక వివక్షతకు వ్యతిరేకంగా పోరాడిన

మహనీయుడు పుచ్చలపల్లి



పుచ్చలపల్లి సుందరయ్య 38వ వర్ధంతి కార్యక్రమాలను జిల్లా వ్యాప్తంగా శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. సామాజిక వివక్షతకు వ్యతిరేకంగా, అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషిని పలువురు గుర్తు చేశారు. సుందరయ్య గారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే ఆయనకు మనమిచ్చే నిజమైన నివాళి అని స్పష్టీకరించారు. కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు అనుసరించే ప్రజా వ్యతిరేక విధానాలపై.. పుచ్చలపల్లి స్ఫూర్తితో పోరాడాలని పిలుపునిచ్చారు. అంతేకాకుండా పలుచోట్ల రోగులకు పండ్ల పంపిణీ, రక్తదానం లాంటి కార్యక్రమాలను చేపట్టారు.

నవతెలంగాణ-ఐడిఏబొల్లారం

సామాజిక న్యాయం సాధించడమే ద్వారానే దేశం అభివృద్ధి చెందుతుందని, అందుకే కులం, మతం, ప్రాంతీయలను పక్కనపెట్టి అందరూ ఐక్యంగా ఉండాలని, సోషలిజంలోనే ప్రజా సమస్యలన్నీ పరిష్కారం అవుతాయని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కే.రాజయ్య అన్నారు. బొల్లారంలో నిర్వహించిన పుచ్చలపల్లి సుందరయ్య 38వ వర్ధంతి సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రజలు కులాలు, మతాల, ప్రాంతాల పేరు మీద విడిపోవడం, వివక్షత పాటించడం వల్లనే ప్రజల అభివృద్ధి సాధ్యం కావట్లేదన్నారు. భారతదేశంలో కులం పూర్తిగా అంతమైతేనే, సామాజిక న్యాయం వర్ధిల్లుతనే దేశం ముందుకు పోతుందన్నారు. పాలకులు రోజురోజుకు కులాలను, మతాలను, ప్రాంతాలను రెచ్చగొడుతున్నారని, సెంటిమెంట్ రెచ్చగొట్టి అధికారాన్ని కాపాడుకుంటున్నారని ఇటువంటి శక్తులపట్ల ప్రజలు జాగ్ర త్తగా ఉండాలన్నారు. పుచ్చలపల్లి సుందరయ్య స్ఫూర్తితో వాటిపై పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు మధుసూదన్‌రెడ్డి, టీఐడిసి నాయ కులు చంద్రశే ఖర్, సుధాకర్‌గౌడ్, మున్సిపల్ యూనియన్ నాయకులు ముత్యాలు, బుజ్జమ్మ, సురేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నారాయణఖేడ్ : పుచ్చలపల్లి సుందరయ్య జీవితం నేటి తరానికి ఆదర్శమని, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అతిమేల మాణిక్ అన్నారు. నేటి రాజకీయాల్లో పదవికాంక్షే తప్ప ప్రజలకు సేవ చేయాలనే ఆలోచన నాయకులకు లేదన్నారు. సీపీఐ(ఎం) ఖేడ్ ఏరియా కమిటీ ఆధ్వర్యంలో సుందరయ్య 38వ వర్ధంతిని సీఐటీయూ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లర్పించారు. అనంతరం స్థానిక ప్రభుత్వ ఏరియా హాస్పిటల్‌లో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అతిమేల మానిక్ మాట్లాడుతూ.. పుచ్చలపల్లి సుందరయ్య అందరికీ ఆదర్శవంతమైన నాయకుడన్నారు. భూస్వామ్య కుటుంబంలో పుట్టి పెరిగిన సుందరయ్య తన చిన్నతనంలోనే భూస్వామ్య విధానాలను వ్యతిరేకిస్తూ పేదలు, వ్యవసాయ కార్మికులతో, కూలీలతో కలిసిపోయాడన్నారు. సుందరయ్య కేవలం భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు ఉద్యమ నిర్మాతగానే కాకుండా ప్రజల కోసం చివరి శ్వాస వరకు జీవించిన నేతగా గొప్ప పార్లమెంట్లో మంచి వక్తగా ప్రజలు నేటికీ గుర్తిస్తారన్నారన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ ఖేడ్ ఏరియా కమిటీ కార్యదర్శి చిరంజీవి నాయకులు కొటారి నర్సింలు, రమేష్, కాన్సిరాం, సంజీవ్,శంకర్, రాజ్ కుమార్ తది తరులు పాల్గొన్నారు.

పటాన్‌చెరు : సామాజిక వివక్షకు వ్యతిరేకంగా పోరాడిన గొప్ప యోధుడు పుచ్చలపల్లి సుందరయ్య అని శాండ్విక్ ఎంప్లాయిస్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ పాండురంగారెడ్డి అన్నారు. పటాన్‌చెరు పారిశ్రామిక ప్రాంతంలోని శాండ్విక్ పరిశ్రమ ఎదుట సుందరయ్య 38 వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాండురంగారెడ్డి సుందరయ్య చిత్రపటానికి పూలమాల సమర్పించి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. సుందరయ్య అజాత శత్రువని, నిరాడంబరుడని, ప్రజల మనిషి అని అన్నారు. విలువలతో కూడిన రాజకీయాలకు దిక్సూచి సుందరయ్య సామాజిక వివక్షకు వ్యతిరేకంగా పోరా డారని, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి నాయ కత్వం వహించారన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు మనోహర్, వీరారావు, వెంకట్రావు, సదాశివరెడ్డి, ఎస్. త్రిలోచన్‌కుమార్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

సంగారెడ్డి : నిత్య స్ఫూర్తి ప్రధాత పుచ్చలపల్లి సుందరయ్య అని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యురాలు మద్దూరి లక్ష్మి అన్నారు. అస్తాబల్‌లో ఏర్పాటుచేసిన సుందరయ్య వర్ధంతి కార్యక్రమంలో పార్టీ జెండాను ఆమె ఆవిష్కరించి.. ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా లక్ష్మీ మాట్లాడుతూ.. కుల రహిత సమాజం కోసం తన పేరు చివర ఉన్న రెడ్డి అనే పదాన్ని తొలగించారన్నారు. ప్రజా సేవకు పిల్లలు అడ్డం అవుతారని బావించి పిల్లలు కాకుండా ఆపరేషన్ చేపించుకొన్న ఆదర్శ జంట సుందరయ్య, లీలావతి అని కొనియాడారు. తన చివరి శ్వాస వరకు ప్రజల కోసం పోరాటం చేసిన యోధుడన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాలరాజ్ కిరణ్ కుమార్, మహేష్ కుమార్, శివకుమార్, మురళి, దుర్గాప్రసాద్, చంద్రశేఖర్, మహేందర్‌రెడ్డి, వెంకట్, చలపతిరావు పాల్గొన్నారు.

కంది : మండలంలోని కాశీపూర్ గ్రామంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో సుందరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు పి.అశోక్ మాట్లాడుతూ.. దక్షిణ భారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత, తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు పుచ్చలపల్లి సుందరయ్య జీవితం ఆదర్శవంతమైందన్నారు. భారత దేశ మొదటి ప్రతిపక్ష నేతగా ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడిన వ్యక్తి అన్నారు. తన జీవితాంతం పేద ప్రజలు,వ్యవసాయ, కార్మికులు, రైతుల పక్షాన పోరాటం చేసిన మహానేత అని అన్నారు. ఆ పార్టీ నాయకులు కుమార్, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

జహీరాబాద్ : సుందరయ్య జీవిత చరిత్ర నేటి యువతకు ఆదర్శంగా నిలుస్తుందని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి రామచంద్రం అన్నారు. పార్టీ ఆధ్వర్యంలో కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రాంచందర్ మాట్లాడుతూ.. కామ్రేడ్ సుందరయ్య జీవితం సర్వస్వం ప్రజల కోసం, ప్రజల కోసం ప్రజా ఉద్యమాల కోసం ధారపోసారన్నారు. జీవితాంతం ప్రజాసేవకే అంకితం కావాలని సుందరయ్య, తన భార్య లీలా నిర్ణయించుకొని పిల్లలు కాకుండా ఆపరేషన్ చేసుకున్న గొప్ప ఆదర్శవంతులన్నారు. పార్లమెంటుకు, అసెంబ్లీకి సైకిల్ పై వెళ్లిన గొప్ప త్యాగశీలి అన్నారు. పార్టీ నాయకులు మహిపాల్, సలిమోద్దీన్, మూతబీర్, పాహిమ్, బక్కన్న, బిక్షపతి, లక్ష్మణ్, నరేష్, బాలరాజు తుల్జారామ్, బాకన్న, యాదవ్, శ్రీనివాస్, సుకుమార్, రాజు, శాంతమ్మ, లక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.

సదాశివపేట : సదాశివపేట సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నిర్వహించిన పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి సభలో పార్టీ సదాశివపేట ఏరియా కార్యదర్శి వి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.. పుచ్చలపల్లి సుందరయ్య ఆశయాలను, లక్ష్యాలను ముందుకు తీసుకు పోవడంలో కృషి చేస్తామన్నారు. దక్షిణ భారతదేశంలో కమ్యూనిస్టు పార్టీని స్థాపించడంలో కీలక పాత్ర పోషించిన నాయకుడు సుందరయ్య అని అన్నారు. స్వతంత్ర పోరాటంలో పాల్గొని జైలు జీవితం గడిపిన మహా నాయకుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులుఖయ్యూం, మల్లేశం, ఆంజనేయులు, శివకుమార్, సఫియా బేగం, బిస్మిల్లా, అమీనా తదితరులు పాల్గొన్నారు.

ఝరాసంగం : మండల కేంద్రంలోని పాత బస్టాండ్ వద్ద జెండా ఎగురవేసి పుచ్చలపల్లి సుందరయ్య 38వ వర్ధంతిని నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం సీపీఐ(ఎం) పార్టీ మండల కార్యదర్శి కె చంద్రన్న మాట్లాడుతూ.. దేశంలో కార్మికుల, కూలీల సంగం ఏర్పాటు చేసి సైకిల్ పై పార్లమెంటుకు వెళ్లే ఏకైక వ్యక్తి సుందరయ్య అని కొనియాడారు. అనునిత్యం ప్రజల కోసం పోరాడి ప్రజా సమస్యలపై పోరాటాలు చేసే వ్యక్తి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శంకర్, శివప్ప, నాగయ్య, అశోక్,మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

సుందరయ్య వర్ధంతి సందర్భంగా రక్తదానం

నవతెలంగాణ-సంగారెడ్డి



పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతిని పురస్కరించుకొని సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రక్తదానం చేశారు. ఈ సందర్భంగా సీపీఎం పార్టీ సంగారెడ్డి ఏరియా కార్యదర్శి ఎం.యాదగిరి మాట్లాడుతూ.. సుందరయ్య స్ఫూర్తితో సామాజిక సేవ కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. సుందరయ్య మార్క్సిస్ట్ పార్టీ నిరాడంబరతతో ఆదర్శ జీవితం గడిపాడన్నారు. పేదప్రజల కోసం పోరాడిన సుందరయ్య పోరాట స్ఫూర్తిని కమ్యూనిస్ట్ పార్టీ కార్యకర్తలు స్ఫూర్తిగా తీసుకొని పోరాటం కొనసాగిస్తారని.. వారి ఆశ సాధనకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజు, మహేష్, దత్తు తదితరులు పాల్గొన్నారు.



ఐడిఏబొల్లారం


నారాయణఖేడ్


పటాన్‌చెరు



జహీరాబాద్


సంగారెడ్డి


కంది


సదాశివపేట


ఝరాసంగం

లేబర్ మొబిలైజేషన్ 80 శాతం కావాలి

- లేబర్ వేజ్ రేట్ రూ.200 కన్నా తక్కువ ఉండొద్దు
- హరితహారం జిల్లా లక్ష్యం రూ.50 లక్షలు మొక్కలు నాటడానికి స్థలాలు గుర్తించాలి
- స్పెషల్ శానిటేషన్ కార్యక్రమం సజావుగా జరగాలి
- జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్

నవతెలంగాణ-సంగారెడ్డి



జిల్లాలోని అన్ని మండలాల్లో ఆక్టివ్ లేబర్‌లో 80 శాతం లేబర్ మొబిలైజేషన్ జరగాలని, లేబర్ వేజ్ రేట్ 200 కన్నా తక్కువ ఉండొద్దని జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ సంబంధిత అధికారులకు స్పష్టం చేశారు.శుక్రవారం వివిధ ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలపై సంబంధిత అధికారులకు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. లేబర్ మొబిలైజేషన్ 80 శాతం కన్నా తక్కువ ఉన్నట్లైతే సంబంధిత అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. కూలీ 200 రూపాయల కన్నా తక్కువ ఉండరాదన్నారు. లేబర్ ఎక్కువ పని గంటలు చేసేలా చూడాలన్నారు.ఎండ తీవ్రత ఉన్నందున ఉపాధి కూలీలు పనిచేసే చోట తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ సంవత్సరం హరితహారంలో జిల్లాలో 50 లక్షల మొక్కలు నాటడం లక్ష్యమని, ఆ మేరకు స్థలాలను గుర్తించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఎవెన్యూ ప్లాంటేషన్, ఇన్స్టిట్యూషన్స్, స్మశానవాటికలు, డంపు యార్డుల్లో, రోడ్డుకు ఇరువైపులా ఉన్న మొక్కల గ్యాప్స్ గుర్తించి, కొత్త మొక్కలు పెట్టాలని సూచించారు.ధాన్యం కొనుగోళ్ళు వేగవంతం చేయాలని, జిల్లాలో ధాన్యం రవా ణాకు లారీల కొరత రాకూడదని తెలిపారు. లారీల మొబిలైజేషన్లో రెవిన్యూ, ట్రాన్స్పోర్ట్ అధికారులు కోఆర్డినేషన్ చేసుకుంటూ ఎలాంటి సమస్య లేకుండా చూడాలన్నారు. జిల్లాలో ధాన్యం కొనుగోళ్ళు బాగా జరుగుతున్నాయని, కొన్ని చోట్ల నిర్లక్ష్యం కనిపిస్తుందని, ఆయా సెంటర్ల సూపర్వైజరీ అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జీవో 59 లో చెల్లించాల్సిన మొత్తం ఐదు లక్షల లోపు ఉన్న లబ్ధిదారులు వెంటనే చెల్లింపులు చేసేలా చర్యలు తీసుకోవాలని తాసిల్దారులకు సూచించారు.అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూముల వివరాలను గ్రామం వారీగా ఈనెల 26 లోగా అందించాలని తహసిల్దార్లకు ఆదేశించారు. ఓటర్ జాబితా రిలేటెడ్ పనులు బాగా చేశారని తహసిల్దారులను అభినందించారు. ఫోటో సిమిలర్ ఎంట్రీ, డెలిశన్స్ తదితరాలకు సరి అయిన చర్యలు తీసుకోవాలని, ఒకటికి రెండు సార్లు పరిశీలించి ప్రాపర్ గా చేయాలని సూచించారు. అదే విధంగా ఒకే ఇంటి నంబర్లో 6 మంది కన్నా ఎక్కువ ఓటర్లు ఉన్న గృహాలను విధిగా పరిశీలించాలని తెలిపారు. బిఎల్ఓల వివరాల జాబితాను పొలిటికల్ పార్టీల ప్రతినిధులకు ఇవ్వాలన్నారు. ఈనెల 17 నుండి 23 వరకు కొనసాగుతున్న స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ లో ఆయా నిర్దేశిత పనులను సజావుగా చేయాలని ఎంపీడీవో, ఎంపీవో, పంచాయతీ సెక్రెటరీలకు సూచించారు. ఈనెల 22 నుండి 24 వరకు జిల్లా స్థాయిలో నిర్వహించనున్న సీఎం కప్ క్రీడా పోటీలు విజయవంతం చేయాలని, అందుకు అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలని సూచించారు. క్రీడా పోటీలు ఉదయం సాయంత్రం వేళలో నిర్వహించాలని, క్రీడాకా రులకు భోజన, వసతి సౌకర్యాలు ఏర్పాటు చేయాలని సూచించారు. మండల స్థాయి క్రీడలను విజయవంతం చేసిన అధికారుల లందరిని కలెక్టర్ అభినందించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ వీరారెడ్డి, జడ్పీ సీఈ వో ఎల్లయ్య, డీపీఓ సురేష్ మోహన్, సివిల్ సప్లైస్‌డిఎం సుగుణ బాయ్, మెప్మా పీడీ గీత, డీఎస్ఓ వనజాత, ఆర్డిఓ శివలింగయ్య, డీఆర్డిఏ అదనపు పీడీలు, మండల ప్రత్యేక అధికా రులు, ఆయా అధికారులు, ప్యాక్స్ సీఈఓలు, ఆర్డీవోలు, తహసిల్దార్లు, ఎంపీడీవోలు, ఎంపీఓలు, ఏపీవోలు పాల్గొన్నారు.



బీసీలకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట

నవతెలంగాణ-పటాన్‌చెరు

రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు పెద్దపీట వేసి వారికి తగిన ప్రాధన్యత కల్పిస్తోందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్ అన్నారు. శుక్రవారం నూతనంగా నియమితులైన రాష్ట్ర మత్యశాఖ ఫెడరేషన్ చైర్మన్ పిట్టల రవీంద్ర ను, ఎమ్మెల్సీ బండ ప్రకాష్ కార్యాలయంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్ కలిసి పుష్పగుచ్చం అందించి అభినందనలు తెలిపారు. బీసీలకు ఎప్పటికప్పుడు గౌరవిస్తూ వారు కూడా రాజకీయంగా ఎదిగే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సాహం కల్పిస్తోందన్నారు. దీనికి నిదర్శనమే మత్యశాఖ ఫెడరేషన్ ఛైర్మన్ పదవి అని ఆయన తెలిపారు. బీసీలు బీఆర్ఎస్ వెంటే ఉన్నారని మూడోసారి కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యేలా కృషిచేస్తు న్నారని తెలిపారు. ఆయన వెంటే ఉండి దేశంలో ఎదుగుతున్న బీఆర్ఎస్‌కు అందరూ అండగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

దత్తగిరి ఆశ్రమాన్ని సందర్శించిన ఎస్పీ రమణ కుమార్

నవతెలంగాణ-ఝరాసంగం



మండల పరిధిలోని బర్దిపూర్ గ్రామంలో గల శ్రీ దత్తగిరి మహారాజ్ ఆశ్రమానీ శుక్రవారం జిల్లా ఎస్పీ రమణ కుమార్ సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా వారికి ఆశ్రమ వైదిక పాఠశాల విద్యార్థులు ఆలయ రాజగోపురం వద్ద పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. అమావాస్య, శ్రీ శనీశ్వర స్వామి జయంతి సందర్భంగా ఆశ్రమ ఆవరణలో గల శ్రీ శనీశ్వర స్వామి వారికి తైలాభిషేకం, వస్త్రధారణ చేసి ముక్కులు చెల్లించుకున్నారు. అనంతరం జ్యోతిర్లింగాలకు రుద్రాభిషేకం, మహా మంగళ హారతి కార్యక్రమంలో పాల్గొన్నారు. వారికి ఆశ్రమ పీఠాధిపతులు శ్రీ 108 వైరాగ్యశిఖామని అవధూత గిరి మహారాజ్, డాక్టర్ మహంత్ సిద్దేశ్వర స్వామి పూలమాల శాలువాలతో సన్మానించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అనసూయమాత, గ్రామ సర్పంచ్ శివలక్ష్మి క్రిష్ణ,ఝరాసంగం ఎస్ఐ రాజేందర్ రెడ్డి, వారి సిబ్బంది, వేద పాఠశాల ప్రధానాచార్యులు శివశంకర్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

వాటర్ ట్యాంకుల నిర్మాణానికి భూమిపూజ

నవతెలంగాణ-నారాయణఖేడ్



ఖేడ్ మండల పరిధిలోని పలు గ్రామాల్లో ప్రజల అవసరల నిమిత్తం మంచినీటి ట్యాంకుల నిర్మాణాలకు ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి శుక్రవారం భూమి పూజ చేశారు. అనంతసాగర్ గ్రామానికి 60 కేఎల్ గల నీటి ట్యాంక్‌ను రూ.22.85 లక్షలు, వెంకటాపూర్ గ్రామంలో 40 కేఎల్ గల నీటి ట్యాంక్‌ను రూ.20.93 లక్షలు, లింగాపూర్‌లో 40 కేఎల్ గల నీటి ట్యాంక్‌ను రూ.22.85 లక్షలతో నిర్మించతలపెట్టారు. నమిలిమెట్ గ్రామంలో 40 కేఎల్ గల నీటి ట్యాంక్‌ను 20.94 లక్షలు, నిజాంపేట్ నూతన మండల కేంద్రంలో 120 కేఎల్ గల నీటి ట్యాంక్ రూ.34.88 లక్షలతో నిర్మించనుండగా.. ఎమ్మెల్యే భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పదేండ్ల క్రితం నీటి కోసం అనేక కష్టాల పడేవారని.. ఇప్పుడు ఇంటింటికి మంచినీరు వస్తున్నదని.. ఇది బీఆర్ఎస్ ప్రభుత్వం సాధించిన ఘనత అన్నారు. ప్రజల కోసం బీఆర్ఎస్ ఎల్లవేళలా కృషి చేస్తుందన్నారు. ఇతర పార్టీ నాయకులు చెబుతున్న తప్పుడు మాటలను ఎవరూ నమ్మొద్దని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ రవీందర్ నాయక్, ఆర్డబ్ల్యూఎస్ డివై ఈఈ ఫణి వర్మ, ఆర్డబ్ల్యూఎస్ ఎఈ అబుల్ హస్సన్, నిజాంపేట్ సర్పంచ్ జగదీశ్వర చారీ, ఖేడ్ వైస్ ఎంపీపీ సాయి రెడ్డి, ఎంపీటీసీ లింగారెడ్డి,రాంచందర్ రావు, సర్పంచులు తదితరులున్నారు.



ప్రభుత్వం నిధులు విడుదల చేయాలి

- ఎంపీపీ కార్యాలయం ఎదుట సర్పంచుల ఆందోళన



నవతెలంగాణ దుబ్బాక రూరల్

గ్రామ పంచాయతీలకు ఎన్ఆర్ఈజీఎస్, ఎస్ఎఫ్సి, 15వ ఫైనాన్స్ నిధులను విడుదల చేయకుండా .....తాము గ్రామంలో కొత్త పనులు చేయమని దుబ్బాక మండల సర్పంచుల ఫోరమ్ అధ్యక్షుడు సద్ది రాజిరెడ్డి, పోతారం సర్పంచ్ గడీల జనార్దన్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఎదుట సర్పంచులు ఆందోళన దిగారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ గతంలో గ్రామంలో సీసీ రోడ్లు, మన ఊరు మన బడి పనులు ,ఇతర పనులకు సంబంధించిన పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో చిట్టాపూర్ సర్పంచ్ పోతానక రాజయ్య,గంభీర్పూర్ సర్పంచ్ కరికే భాస్కర్, తదితరులు ఉన్నారు

ఫొటోగ్రాఫర్స్ జిల్లా కార్యవర్గానికి సన్మానం



నవతెలంగాణ-మద్దూరు

సిద్దిపేట జిల్లా ఫోటో అండ్ వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ జిల్లా కార్యవర్గ సభ్యులను మద్దూరు ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సిద్దిపేట జిల్లా ఫోటో అండ్ వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా మద్దూరు మండల అధ్యక్షులు దొంతుల శ్రీకాంత్ ఎన్నికయ్యారు నూతనంగా జిల్లా అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టి మద్దూరు మండలానికి రావడంతో జిల్లా అధ్యక్షుడు దొంతుల శ్రీకాంత్ ప్రధాన కార్యదర్శి బ్రహ్మచారి,కోశాధికారి భాస్కర్ లను మద్దూరు మండల ఫోటో అండ్ వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శాలువతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మద్దూరు మండల ఫోటో వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ సభ్యులు మాజీ అధ్యక్షుడు కొరిగింజ బాలేష్,గొట్టే పరమేష,శంకర్, శేఖర్,దయాకర్, పర్శరాములు, శ్రీకాంత్, శ్రీధర్, బాబు తదితరులు పాల్గొన్నారు.

నూతన తహసీల్దార్‌గా ప్రభాకర్



నవతెలంగాణ-నిజాంపేట

మండల నూతన తహసీల్దార్‌గా ప్రభాకర్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. నార్సింగి తహసీల్దార్‌గా పనిచేసిన ఆయన బదిలీపై నిజాంపేటకు వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరమే ధ్యేయంగా పనిచేస్తానన్నారు. అర్హులైనప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందించేలా కృషి చేస్తానన్నారు. నిబంధనలను విరుద్ధంగా ఎవరైనా వ్యవహరిస్తే వారిపై కఠిన చర్యలుంటాయన్నారు.

మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎంపీ



నవతెలంగాణ-నార్సింగి

రామాయంపేటలో ఈనెల 8వ తేదిన వివాహ విందులో పాల్గొని తిరిగి వస్తుండగా నార్సింగి మండల కేంద్రానికి చెందిన ఎండి గౌస్ కుమారుడు ఎండి రియాన్ (19) ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనాన్ని లారీ ఢీకొట్టగా, రియాన్ తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందాడు. 15మేన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు లింగోజిగారి శ్రీపతిరావు భార్య అస్వస్థతతో మృతి చెందారు. ఈ విషయం తెలిసిన మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి శుక్రవారం నార్సింగి పట్టణ కేంద్రానికి చేరుకుని శ్రీపతిరావు ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం ఎండి గౌస్ ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ప్రభాకర్ రెడ్డి గౌస్ కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటానని హామీ ఇచ్చారు. ఎంపీ వెంట జెడ్పిటిసి బాణాపురం కృష్ణారెడ్డి, గ్రామ సర్పంచ్ ఎర్రం అశోక్ గుప్తా, మండల బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షుడు మైలారం బాబు, వార్డు మెంబర్లు జమీర్, జీవన్, రైతుబంధు అధ్యక్షుడు లింగారెడ్డి, ఎస్ఎంసి చైర్మన్ ఎండి బాఖర్ పాషా, టెలికాంబోర్డు మాజీ సభ్యుడు అంచనూరి రాజేష్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, మైనారిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మనస్థాపం చెంది యువకుడి ఆత్మహత్య



నవతెలంగాణ-కొల్చారం

మనస్తాపం చెందిన యువకుడు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మండల కేంద్రమైన కొల్చారం గ్రామంలో శుక్రవారం చోటుచేసుకుంది. మృతుని భార్య చింతల లక్ష్మీ, ఎస్సై శ్రీనివాస్ గౌడ్ కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి. గ్రామానికి చెందిన చింతల గంగరాజు (38) గత కొన్ని రోజులుగా మద్యానికి బానిసై కుటుంబంలో నిత్యం గొడవలు చేసేవాడని తెలిపారు. గురువారం రాత్రి మద్యం సేవించి ఇంటికి వచ్చిన గంగరాజు భార్యలక్ష్మితో గొడవ పడి కర్రతో కొట్టడం జరిగిందన్నారు. దీంతో లక్ష్మీ పుట్టింటికి వెళ్ళగా మనస్తాపం చెందిన గంగరాజు ఎవరు లేని సమయంలో ఇంట్లోనే దూలానికి ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. మృతునికి ఇద్దరు కూతుళ్ల ఉన్నారు. మృతుని భార్య లక్ష్మీ పిర్యాదు మేరకు కొల్చారం ఎస్సై శ్రీనివాస్ గౌడ్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

రైతులకు అందుబాటులో జీలుగు విత్తనాలు

- ఎంపీపీ శేరినారాయణరెడ్డి



నవతెలంగాణ-హవెలీఘనపూర్

హవేలీ ఘన్‌పూర్ మండల కేంద్రంలోని అగ్రోస్ రైతు సేవా కేంద్రంలో జీలుగు విత్తనాలు అందుబాటులో ఉన్నాయని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ శేరి నారాయణరెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆగ్రోస్ రైతు సేవా కేంద్రంలో జిలుగు విత్తనాలను రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమిలో జీలుగు చల్లడం ద్వార భూసారం పెరిగి నత్రజని స్థిరీకరించుకోడం జరుగుతుందన్నారు. ప్రతి రైతు ఆధార్ కార్డు, పట్టా పాస్‌బుక్ తీసుకుని జీలుగు విత్తనాలను కొనగోలు 1 బస్తా 30 కిలోలు రూ.850లని తెలిపారు. ప్రతి రైతు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి నాగ మాధురి, బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు నోముల శ్రీకాంత్, మేకల సాయిలు, నరేందర్ రెడ్డి,రామచంద్ర రెడ్డి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులు జిల్లా రాష్ట్రస్థాయిలో రాణించాలి



నవతెలంగాణ-చిలిపిచేడ్

మండల స్థాయిలో నిర్వహించిన సీఎం క్రీడల ఆటల పోటీలలో గెలుపొందిన క్రీడాకారులు జిల్లా రాష్ట్రస్థాయిలో పాల్గొని విజయం సాధించాలని మండల నాయకులు, అధికారులు సూచించారు. చిలిపిచెడ్ మండలంలోని సీఎంకప్ గెలుపొందిన క్రీడాకారులకు శుక్రవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బహుమతులు, సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా వాలీబాల్‌లో శిలాంపల్లి ప్రథమ, ఫైజాబాద్ ద్వితీయ బహుమతి, కబడ్డీలో చిలిపిచెడ్ ప్రథమ, చిలిపిచెడ్ ద్వితీయ బహుమతులు సాధించింది. ఖోఖోలో సోమక్కపేట్ ప్రథమ, చిలిపిచెడ్ ద్వితీయ బహుమతి సాధించింది. గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు సర్టిఫికెట్లు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షురాలు లక్ష్మీ దుర్గా రెడ్డి,ఎంపీడీవో శశి ప్రభ, తాహాశిల్దార్ ముసాదిక్, ఎస్సై మహ్మద్ గౌస్, ఎంపీఓ కృష్ణమోహన్, ఏపీఓ శ్యామ్, చిలప్ చెడ్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు విఠల్, శిలంపల్లి సర్పంచ్ కవిత ముకుందా రెడ్డి, పంచాయతీ సెక్రటరీలు కృష్ణ, యాదగిరి, జూనియర్ అసిస్టెంట్లు బిక్షపతి, రమేష్, భూమయ్య, జగన్, గెలుపొందిన క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

కల్తీ విత్తనాలు విక్రయిస్తే క్రిమినల్ కేసులు

- ఏడిఏ సురేఖ, ఎస్ఐ శివకుమార్



నవతెలంగాణ-నర్సాపూర్

రైతులకు కల్తీ విత్తనాలు విక్రయిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని. ఏడిఏ సురేఖ, ఎస్సై శివకుమార్, ఫర్టిలైజర్ దుకాణదారులను హెచ్చరించారు. శుక్రవారం నర్సాపూర్ పట్టణంలోని పలు ఫర్టిలైజర్ దుకాణాలను వ్యవసాయ అధికారులు. పోలీసు అధికారులు సంయుక్తంగా తనిఖీలు చేసి విత్తనాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏ డి ఏ సురేఖ, ఎస్సై శివకుమార్ మాట్లాడుతూ ఫర్టిలైజర్ దుకాణదారులు రైతులకు నాణ్యమైన విత్తనాలు అమ్మాలని సూచించారు. ఎవరైనా కల్తీ విత్తనాలు అమ్మి పట్టుపడితే పిడి యాక్ట్ కింద కేసు నమోదు చేసి లైసెన్సు రద్దు చేస్తామన్నారు. అంతకుముందు నర్సాపూర్ రైతువేదికలో నకిలీ విత్తనాలపై డీలర్లకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మండలాధికారి అనిల్ కుమార్, ఆత్మ ఏటీఎం హరీష్ ,డీలర్లు పాల్గొన్నారు.

చిట్కూల్ కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన ఏఈఓ

నవతెలంగాణ-చిలిపిచేడ్

మండలంలోని సోమక్కపేట్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చిట్కూల్ కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం ఏఈవో రమ్య సందర్శించారు. ఈ సందర్భంగా ఏఈఓ రమ్య మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో ప్రతి ఒక్క రైతు ధాన్యం తేమ 17 శాతం ఉండేలా చూసుకోవాలన్నారు. ధాన్యాన్ని తీసుకువచ్చిన రైతులకు అవగాహన కల్పించి మ్యాచర్ శాతం పొల్లు తదితర అంశాలను పరిశీలించిన తర్వాత కొనుగోలు చేయాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో బాలకృష్ణ, బాలయ్య, కుమారస్వామి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

సుందరయ్య జీవితం నేటి తరానికి ఆదర్శం

- సీపీఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో సుందరయ్య 38వ వర్ధంతి

నవతెలంగాణ మెదక్ టౌన్

మెదక్ జిల్లా కేంద్రం కేవల్ కిషన్ భవనంలో పుచ్చలపల్లి సుందరయ్య 38వ వర్ధంతిని పురస్కరించుకొని జిల్లా సీపీఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో పూలమాల సమర్పించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బసవరాజ్ మాట్లాడుతూ పేద ప్రజల తరపున నిరంతరం పోరాడిన ప్రజానాయకుడు, వీర తెలంగాణ సాయుధ పోరాట యోధుడు పుచ్చలపల్లి సుందరయ్య ఆశయాలను నేటి కాలంలోనూ కొనసాగించాలని కోరారు. నిజాం నియంతృత్వం, దొరల దౌర్జన్యాల నుంచి తెలంగాణ ప్రజలను విముక్తి చేయడానికి సాగిన వీర తెలంగాణ రైతాంగ పోరాటంలో కామ్రేడ్ సుందరయ్య కీలక పాత్ర పోషించారని వక్తలు పేర్కొన్నారు. తనకు ఉన్న 10 వేల ఎకరాలను నిరు పేదలకు పంచిన గొప్ప వ్యక్తి అన్నారు. పార్లమెంటు సభ్యుడిగా ఎన్నికైనా సాదా సీదా జీవితాన్ని గడిపిన సుందరయ్య పార్లమెంటు భవనానికి సైకిల్ పైనే వెళ్లే వాడని వారు గుర్తు చేశారు. నెల్లూరు సీమలో పుట్టిన సుందరయ్య తెలంగాణ బిడ్డల పక్షాన పోరాడిన వైనం ప్రాంత, కుల, మత విభేదాలు సృష్టించే విచ్ఛిన్నకర శక్తుల అసలు నైజాన్ని ప్రజలు గుర్తించడానికి సహకరిస్తుందని వారు తెలిపారు. ఈ దేశంలో సోషలిజం ఉదయించాలని కలలు కన్న మహనీయుడు సుందరయ్య ఆశయాలను నేటి తరం కొనసాగించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మల్లేశం, సభ్యులు జగన్, లచ్చా గౌడ్, మేహనుద్దిన్, మమత తదితరులు పాల్గొన్నారు.

ప్రజా వర్గ పోరాటాలు సుందరయ్య స్ఫూర్తితో కొనసాగించాలి

నవతెలంగాణ-నర్సాపూర్

ప్రజా వర్గ పోరాటాలు నిర్మించడంలో సుందరయ్య స్ఫూర్తితో ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందని సీపీఎం నర్సాపూర్ డివిజన్ కార్యదర్శి కడారి నాగరాజు అన్నారు. శుక్రవారం స్థానిక కార్యాలయంలో పుచ్చలపల్లి సుందరయ్య 38వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివార్లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బుర్జువా భూస్వామ్య రాజ్యం. శ్రామిక వర్గంపై సాగించిన నిర్బంధంపై అలుపెరగని పోరాట యోధుడు పుచ్చలపల్లి అన్నారు. అటువంటి మహనీయుడు అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలన్నారు. సుందరయ్య స్ఫూర్తితో దేశంలో ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాటాలు నిర్వహించడం ఎంతో అవసరమని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు హన్మంత్, మహేష్, అనిల్, శ్రీకాంత్, నరేష్, చందు తదితరులు పాల్గొన్నారు.



గ్రామీణ ఉపాధి హామీ చట్టం పరిరక్షణకు ఉద్యమిద్దాం



నవతెలంగాణ-నిజాంపేట

జాతీయ గ్రామిణ ఉపాధి హమి పథకాన్ని ఎత్తివేతకు కేంద్రప్రభుత్వం చేస్తున్న కుట్రను ప్రతిఘటించాలని ఉపాధి హమి చట్ట పరిరక్షణకు ఉద్యమించాలని దళిత బహుజన ఫ్రంట్ జిల్లా అధ్యక్షుడు దుబాషి సంజీవ్ కోరారు. శుక్రవారం నిజాంపేట మండల పరిధిలోని నస్కల్ గ్రామంలో ఉపాధి హమి పరి రక్షణ కరపత్రాలను విడుదల చేసి కూలీల సమస్యలు తెలుదుకున్నారు. ఈ సందర్భంగా సంజీవ్ మాట్లాడుతూ ఈ నెల 25 న హైదరాబాద్ లో ఉపాధి హమి పరి రక్షణ రాష్ట్ర సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గత ఎనిమిది ఏళ్ళుగా కేంద్ర బడ్జెట్ లో నిధులను తగ్గిస్తు పథకాన్ని నీరు గారుస్తున్నారన్నారు. .చేసిన పనికి వారం రోజులలో చెల్లించాల్సిన వేతనాలు ఆరు నెలలైన చెల్లించకుండ శ్రమ దొపిడికి పాల్పడుతున్నారన్నారు. సమ్మర్ అలవెన్స్ చెల్లించడం లేదన్నారు. ఉపాధిహమి పట్టణాలలో గృహ కార్మికులు,చెత్త ఎరె కార్మికులు భవన నిర్మణ కార్మికులకు పని దొరకక పస్తులు వుంటున్నందున పట్టణ పేదలకు ఉపాది హమి పని కల్పించాలని డిమాండ్ చేశారు. గ్రామీణ ఉపాధి హామీ చట్ట పరిరక్షణ కోసం జరుగుతున్న దశల వారి ఆందోళనా, పోరాటాలలో కూలీలు, ప్రజాసంఘాలు, మేధావులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. పని చూపని దగ్గర జాబ్‌కార్డుదారులకు చట్ట ప్రకారం నిరుద్యోగభృతి చెల్లించాలని డిమాండ్ చేశారు. ఫీల్డ్ అసిస్టెంట్లకు ఉద్యోగ భద్రత కల్పించాలి. ఉపాధి హామీ చట్ట రక్షణ కోసం జరుగుతున్న ఉద్యమంలో కూలీలు, మేధావులు, ప్రజాసంఘాలు భాగస్వామ్యం కావాలని కోరారు.

ముదిరాజ్ కుల సంఘానికి ప్రొసిడింగ్ పత్రాలు



నవతెలంగాణ-నిజాంపేట్

మండల పరిధిలోని నస్కల్ గ్రామనికి చెందిన ముదిరాజ్ సంఘానికి శుక్రవారం ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి, నివాసంలో ఎమ్మెల్యే చేతుల మీదుగా ముదిరాజ్ సంఘానికి రూ.10 లక్షల ప్రొసీడింగ్ పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు మెట్టు సిద్ధ రాములు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధితో పాటు కుల సంఘాలు కూడా అభివృద్ధి చెందాలనే లక్ష్యంతో అహర్నిశలు కృషి చేస్తున్న ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సిద్దరాములు బీఆర్ఎస్ మండల అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, నార్లాపూర్ సర్పంచ్ అమర్సేనారెడ్డి, ముదిరాజ్ సంఘ గౌరవ అధ్యక్షులు మెట్టు సిద్ధ రాములును శాలువాతో సన్మానించారు. ముదిరాజ్ సంఘం అధ్యక్షులు మెట్టు వెంకట్, బీఆర్ఎస్ నాయకులు కాసా దయాకర్, పంగరాజు, వెంకట స్వామి గౌడ్, నగేష్, ఎల్లం యాదవ్,మోహన్ రెడ్డి పెద్ద ఎత్తున ముదిరాజ్ కుల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

వీవోఏల సమస్యలు తక్షణమే పరిష్కరించాలి

- వివోఏలపై ఏపీఎం,సీసీల వేధింపులు ఆపాలి
- సీఐటీయు జిల్లా అధ్యక్షులు ఏ. మహేంద ర్ రెడ్డి





నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ మనోహరాబాద్

వివోఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని, ఉద్యోగ భద్రత, ఇన్సూరెన్స్, తదితర సమస్యలను తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మనోహరాబాద్ మండలంలోని ఐకెపి మండల కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఏ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ గత 32రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా ఐకేపీ వివోఏలు నిరవధిక సమ్మె చేస్తున్నారన్నారు నిరవధిక సమ్మె చేస్తున్న వివోఏల టెంట్ వద్దకు గత రెండు రోజుల క్రితం ఏపియం వెళ్లి విధులకు హాజరు కావాలని. మహిళలు అని చూడకుండా భయభ్రాంతులకు గురిచేస్తూ వివోఏలను అందరిని విధుల్లో చేరాలని ఆదేశాలు జారీ చేసినట్టు తెలిపారు. పోరాటాలు చేసి చేసి తెచ్చుకున్న తెలంగాణలో హక్కుల కోసం పోరాటాలు చేయకుండ అడ్డుకోవడమేంటని ఆయన ప్రశ్నించారు. అదే విధంగా వివోఏ లను సీసీలు కూడా ఫోన్లు చేసి విధులకు హాజరు కావాలని బెదిరిస్తున్నారని ఆయన తెలిపారు. మనోహరాబాద్ మండలంలో 6,7 సంవత్సరాలుగా కొంతమంది సీసీలు పనిచేయడంలో అంతర్యమేమిటన్నారు. వెంటనే 6,7 సంవత్సరాలుగా పనిచేస్తున్న సీసీలను బదిలీలు చేయాలని డిమాండ్ చేశారు. వివోఏలకు కనీస వేతనం రూ. 26 వేలు ఇవ్వాలన్నారు. వివోఏలకు రూ. 10 లక్షల సాధారణ, ఆరోగ్య బీమా కల్పించాలన్నారు. మహిళా సంఘాల సభ్యులకు రూ.5లక్షలు కల్పించాలని, మహిళలకు ఇచ్చిన రుణాలు మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. సమస్యలు వెంటనే పరిష్కరించకపోతే పోరాటం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మంజుల, సునీత, జగన్ ,దేవి, కవిత, కల్పనా, మమత ,అశ్విని ,నవనీత, స్వాతి సునీత తదితరులు పాల్గొన్నారు

ఐకెపి వివోఏల సమస్యలు పరిష్కరించాలి

ఐకెపి వివోఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించాలని, తదితర సమస్యలు పరిష్కరించాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు ఏ మహేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. ఐకేపీ వీవోఏలు చేపట్టిన నిరవధిక సమ్మె శుక్రవారం నాటికి 32 వ రోజుకు చేరుకుంది. తూప్రాన్ ఐకేపీ కార్యాలయం ముందు వివోఏలు చేపట్టిన ఆందోళనకు సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఏ మహేందర్ రెడ్డి మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 17 నుంచి సమ్మె చేస్తున్న సెర్ప్ ఉన్నతాధికారులు కనీసం స్పందించకపోవడం దారుణమన్నారు. వివోఏలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, ఆన్లైన్ వర్క్ ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఓవైపు తమ హక్కుల కోసం వీవోలు సమ్మె చేస్తుంటే ధాన్యం కొనుగోలను ఏదో ఒక పద్ధతిలో కొనుగోలు చేస్తామని సెర్ప్ ఉన్నతాధికారులు మాట్లాడడం తగదన్నారు. ఈ విషయంలో రాష్ట్ర సెర్ప్ సీఈవో జోక్యం చేసుకొని వివోఏ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కవిత, శోభ, సంతోష,స్వప్న, ఎల్లమ్మ సత్యలక్ష్మి, మల్లేషం, మహిశ్వరి, శ్రీలత,రేఖ, అంజమ్మ ,సంతోష,బలరాని, తదితరులు పాల్గొన్నారు

అనుమతి లేని విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు



నవతెలంగాణ-రేగోడు

అనుమతి లేని విత్తనాలు, ఎరువులు, పురుగుల మందులు అమ్మితే కఠిన చర్యలు ఉంటాయని ఏవో జావిద్ అన్నారు. శుక్రవారం రైతు వేదిక వద్ద ఫర్టిలైజర్ దుకాణదారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విత్తనాలు పురుగుల మందులు ఎరువులు అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు ఉంటాయన్నారు, ఫర్టిలైజర్ లైసెన్సను అందరికీ కనిపించేలా ఉంచాలని సూచించారు, అనుమతి లేని విత్తనాలు, ఎరువులు, పురుగుల మందులు అమ్మకూడదని తెలిపారు అనుమతి లేని విత్తనాలు ఎరువులు పురుగుల మందులు అమ్మితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో ఫర్టిలైజర్ దుకాణదారులు పాల్గొన్నారు..

మాట నిలబెట్టుకున్న సీఎంకు కృతజ్ఞతలు



నవతెలంగాణ-టేక్మాల్

ఇచ్చిన మాట నిలబెట్టుకునే తత్వం కేసీఆర్‌కే దక్కుతుందని, వీఆర్ఏల సంఘం మండలాధ్యక్షులు హనుమంతు అన్నారు. శుక్రవారం తహసీల్దార్ కార్యాలయం ముందు కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేసిన అనంతరం ఆయన వీఆర్ఏలనుద్దేశించి మాట్లాడారు. గతంలో వీఆర్ఏలు సమ్మె చేస్తే ఆ సమ్మెను విరమింపజేసి, పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించడంతోపాటు వీఆర్ఏలకు పే స్కేల్ తో పాటు ప్రమోషన్లు ఇస్తామని హామీ ఇచ్చారని ఆ హామీని, మంత్రుల సబ్ కమిటీలో చెప్పడం గర్వించదగ్గ విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో వీరేశం, రాధాకృష్ణ, అశోక్, హనుమంతు, మంజుల, నిర్మల, సక్కుబాయి, జనార్దన్ రెడ్డిలు ఉన్నారు.

ప్రజల ఆరోగ్య సంరక్షణే లక్ష్యం

- పారిశుధ్య కార్యక్రమం ప్రణాళిక బద్ధంగా చేపట్టాలి
- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్





నవతెలంగాణ-మెదక్ టౌన్

మునిసిపల్ వార్డుల్లో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్ మునిసిపల్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం మెదక్ పట్టణంలోని 18వ వార్డు గాంధీ నగర్‌లో పారిశుధ్య కార్యకమాలను జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య సంరక్షణే లక్ష్యమన్నారు. వ్యాధులు ప్రబలకుండా వర్షాకాలానికి ముందే నేటి నుంచి 27 వరకు మునిసిపల్ ప్రాంతాలలో పారిశుధ్య కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి పెట్టి షెడ్యూల్ ప్రకారం అన్ని వార్డులలో కార్యక్రమాలు చేపట్టాల్సిందిగా మునిసిపల్ డైరెక్టర్‌కు మార్గదర్శకాలు జారీ చేశామన్నారు. ఆ మేరకు ప్రతి వార్డులో స్వచ్ఛత కోసం పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టడానికి కార్మికులకు దిశా నిర్దేశం చేయాలని మునిసిపల్ కమిషనర్‌కు సూచించారు. ప్రధానంగా మురికి నీరు సాఫీగా పారే విధంగా సైడ్ డ్రైన్స్ క్లీన్ చేసి చెత్తను తొలగించాలని, డ్రైన్స్, రోడ్డు పక్కల ముళ్ల పొదలను తొలగించాలని, పబ్లిక్ టాయిలెట్స్ శుభ్రపరచాలని, మాంసం దుకాణాల వద్ద వ్యర్థాలు తొలగించాలన్నారు. అదే విధంగా అన్ని ఇండ్లలో తడి, పొడి చెత్తను సేకరించి సెగ్రిగేషన్, షెడ్లకు తరలించాలని సూచించారు. అంతర్గత రహదారులు, ప్రధాన రహదారులను, ప్రభుత్వ సంస్థలు, ప్రజోపయోగ సంస్థలను శుభ్రం చేయాలని, లోతట్టు ప్రదేశాలను గుర్తించి నీరు నిల్వ ఉండకుండా చూడాలని పేర్కొన్నారు. శిథిలావస్థలో ఉన్న భవనాలు, నిర్మాణాలను గుర్తించి తొలగించి ఆ ప్రాంతాన్ని చదును చేయాలని సూచించారు. అలాగే పాడుబడిన బావులను, బోర్లను పూడ్చివేయాలని అన్నారు. దోమల కారణంగా ప్రజలు మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధుల బారిన పడకుండా అవగాహన కల్పిస్తూ ఫాగింగ్, సోడియం హైపో క్లోరైడ్ స్ప్రే చేయాలన్నారు. అనంతరం డంప్ యార్డ్‌ను సందర్శించి పాత చెత్తను బయో మైనింగ్ ద్వారా పౌడర్ చేసి అవసరమైన ఫ్యాక్టరీలకు విక్రయించాల్సిందిగా సూచించారు. తద్వారా డంప్ యార్డ్ ప్రాంతం శుభ్రమవుతుందని, అక్కడ పార్క్ ఏర్పాటు చేయడానికి అవకాశముంటుందని అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్ అన్నారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ చంద్ర పాల్, మార్కెట్ కమిటీ చైర్మన్ మట్టి జగపతి, మునిసిపల్ కమీషనర్ జానకి రామ్ సాగర్, కౌన్సిలర్ సమియుద్దీన్, సానిటరీ ఇన్స్పెక్టర్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

కల్తీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు

- ఏవో రాజేశ్వర్ .



నవతెలంగాణ-పెద్దశంకరంపేట

అనుమతి లేని విత్తనాలు, ఎరువులు, పురుగుల మందులు అమ్మితే కఠిన చర్యలు ఉంటాయని ఏవో రాజేశ్వర్ అన్నారు. శుక్రవారం రైతు వేదికలో రైతులు, ఫర్టిలైజర్ దుకాణదారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విత్తనాలు, పురుగుల మందులు, ఎరువులు అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు ఉంటాయన్నారు, ఫర్టిలైజర్ లైసెన్సను అందరికీ కనిపించేలా ఉంచాలని సూచించారు, ప్రతి డీలర్ స్టాక్ రిజిస్టర్ బిల్ బుక్ స్థిరంగా ఉంచాలన్నారు. రైతులు ఎరువులు కొనుగోలు చేయగానే బిల్లు ఇవ్వాలన్నారు డీలర్లు గడువు ముగిసిన విత్తనాలు, అనుమతి లేని విత్తనాలు ఎరువులు పురుగుల మందులు అమ్మితే సీడ్ యాక్టు 1983 ప్రకారం కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పేట ఎస్ ఐ బాలరాజు, ఏవో మమత, రైతులు, ఫర్టిలైజర్ దుకాణదారులు పాల్గొన్నారు.

మాల మహానాడు ఆధ్వర్యంలో మంత్రి శ్రీనివాస్ గౌడ్ దిష్టిబొమ్మ దహనం

- మంత్రి శ్రీనివాస్ గౌడ్‌ను పదవి నుంచి బర్తరఫ్ చేయాలి
- మాల మహానాడు నాయకుల డిమాండ్



నవతెలంగాణ-నర్సాపూర్

దళితులను థర్డ్ క్లాస్ అంటూ మంత్రి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడడాన్ని నిరసిస్తూ. శుక్రవారం నర్సాపూర్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో మాల మహానాడు ఆధ్వర్యంలో మంత్రి శ్రీనివాస్ గౌడ్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు .ఈ సందర్భంగా మాల మహానాడు నాయకులు మాట్లాడుతూ మహబూబ్ నగర్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి శ్రీనివాస్ గౌడ్ దళితులను కించపరిచే విధంగా మాట్లాడడం సరైనది కాదని అన్నారు. మంత్రిపై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా దళిత సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున్న ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మలమహనడు జిల్లా అధ్యక్షులు సంజీవ, యువజన సంఘం జిల్లా అధ్యక్షులు దాడిగ నరేష్, ఉపాధ్యక్షులు తలారి శ్రీకాంత్, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కదారి నాగరాజు, నర్సాపూర్ కౌన్సిలర్ రామచందర్, మండల అధ్యక్షులు యాదగిరి, నాయకులు రమేష్ , అనిల్ ,భీమ్, శ్రీకాంత్ , చందు, శ్రీపాల్ పాల్గొన్నారు.

మండల క్రీడల్లో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతుల ప్రదానం



నవతెలంగాణ-హవేలీ ఘనాపూర్: సీఎం కేసీఆర్ కప్ 2023 మండల స్థాయిలో నిర్వహించిన క్రీడా పోటీలలో గెలుపొందిన క్రీడా కారులకు హవేలీ ఘన పూర్ ఎంపీపీ శేరి నారాయణరెడ్డి బహు మతులను అందజేశారు. శుక్రవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా కేసీఆర్ కప్ క్రీడా పోటీలు నిర్వహించడంతో ప్రతి గ్రామం నుంచి మండల స్థాయి పోటీలకు క్రీడాకారులను ఆహ్వానించడం జరిగిందని తెలిపారు. రెండు రోజులపాటు నిర్వహించిన పోటీలలో వాలీబాల్ 13 జట్లు పాల్గొనగా, ఖోఖో జట్టు, కబడ్డీ మూడు జట్లు పాల్గొన్నాయి. వాలీబాల్ తిమ్మాయిపల్లి ,కోకో ఔరంగాబాద్ తండ, కబడ్డీ హవేలీ ఘనాపూర్ జట్లు గెలుపొందగా విజేతలుగా ప్రకటించడం జరిగిందన్నారు. క్రీడా స్ఫూర్తితో మండల స్థాయి క్రీడలకు మంచి స్పందన వచ్చినందుకు క్రీడలలో పాల్గొన్న అభ్యర్థులకు గెలుపొందిన విజేతలను అభినందించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నవీన్ కుమార్, ఎంపీడీవో శ్రీరామ్, స్పెషల్ ఆఫీసర్ మధుమోహన్, ఎస్సై శేఖర్, సర్పంచులు యామిరెడ్డి, అశోక్, నాయకులు నోముల శ్రీకాంత్, ఎంపీ ఓ కవిత పాల్గొన్నారు.

పాలాటలో హైనా సంచారం

భయాందోళనలో ప్రజలు



నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

మనోహరాబాద్ మండలం పాలాట గ్రామంలో రాత్రి సమయంలో హైనా సంచారం ఉన్నట్టు సీసీ పుటేజీల ద్వార తెలుస్తుంది. రాత్రి సమయంలో హైనా రావడాన్ని చూసిన ప్రజలు రాత్రి సమయంలో బయటకు రావడానికి కూడా భయాందోళనకు గురవుతున్నట్లు తెలిపారు. పాలాట గ్రామం చుట్టూ పెద్ద ఎత్తున అటవీ ప్రాంతం ఉండడంతో అడవి నుంచి జంతువులు రావడం పరిపాటిగా మారినట్టు తెలిపారు. రాత్రి సమయంలో రావడంతో ఊర కుక్కలు వెంబడిస్తున్న వీడియోలు సీసీ కెమెరాల ద్వార బయటపడింది. అటవీ అధికారులు స్పందించి వాటి నుంచి రక్షణ కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.



ఐటిఐలో ప్రవేశాలకు జూన్ 10 గడువు



నవతెలంగాణ-దుబ్బాక

2023-24 సంవత్సరానికిగాను ఐటీఐలో మొదటి విడత ప్రవేశాలకు జూన్ 10 లోపు దరఖాస్తులు చేసుకోవడానికి అవకాశం ఉందని దుబ్బాక ప్రభుత్వ ఐటిఐ కళాశాల ప్రిన్సిపాల్ డి.వెంకటరమణ శుక్రవారం తెలిపారు. ఎనిమిదో తరగతి పూర్తి చేసిన వారికి కొన్ని ట్రేడ్లలో,10వ తరగతి పూర్తయిన వారికి అన్ని రకాల ట్రేడ్‌లలో చేరే అవకాశం ఉందన్నారు. దరఖాస్తు చేసుకునే సమయంలోనే తమ ధృవ పత్రాలను పొందుపరచాలన్నారు. ఆన్‌లైన్ కౌన్సిలింగ్ ప్రక్రియలోనే (ఒరిజినల్ సర్టిఫికెట్లు) మార్కులు, సామాజిక వర్గాలను బట్టి ఎంచుకున్న ట్రేడ్‌కు అర్హులైతే వారికి సీటును కేటాయించబడుతుందని ప్రిన్సిపల్ వెంకటరమణ సూచించారు.

స్వచ్ఛ దుబ్బాకకు సహకరించాలి



- మున్సిపల్ కమిషనర్

నవతెలంగాణ-దుబ్బాక

దుబ్బాక పురపాలిక పరిధిలోని అన్ని వార్డుల్లో చెత్తను బహిరంగ ప్రదేశాల్లో, మురికి కాలువల్లో వేయవద్దని, మున్సిపాలిటీకి చెందిన చెత్త సేకరణ వాహనానికి మాత్రమే అందించాలని కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి కోరారు. అన్ని విధాల అభివృద్ధి చెందుతున్న దుబ్బాక మున్సిపాలిటీని "స్వచ్ఛ దుబ్బాక"గా తీర్చిదిద్దేందుకు ప్రజలు సహకరించాలని కోరారు. శుక్రవారం పురపాలిక పరిధిలోని చెల్లాపూర్ 4 వ వార్డ్‌లో ప్రత్యేక పారిశుద్య కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని, ఇందులో భాగంగా మురికి కాలువలను శుభ్రపరచడం, వాటి చుట్టూ పేరుకుపోయిన గడ్డిని తొలగించడం జరిగిందన్నారు. ఇంచార్జ్ శానిటరీ ఇన్ స్పెక్టర్ మట్టి దిలీప్ కుమార్, శానిటరీ జవాన్ అనిల్, పారిశుద్ధ్య సిబ్బంది ఉన్నారు.

తాగు నీటి ట్రయల్ రన్ విజయవంతం

- మున్సిపల్ మాజీ చైర్మన్ కడవేరుగు రాజనర్సు

నవతెలంగాణ-సిద్దిపేట



పట్టణ రెండవ వార్డు నర్సాపూర్ (హనుమాన్ నగర్) లో మల్లన్న సాగర్ రిజ్వాయర్ నుంచి సిద్దిపేట పట్టణానికి త్రాగు నీటిని అందించే కార్యక్రమంలో భాగంగా చేపట్టిన ట్రయల్ రన్ విజయవంతమైనదని మున్సిపల్ మాజీ చైర్మన్ కడవేరుగు రాజనర్సు అన్నారు. మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్, స్థానిక కౌన్సిలర్ నాయిని చంద్రంతో కలిసి రాజనర్సు ట్రయల్ రన్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరంతరం పట్టణానికి త్రాగు నీరు అందించడంతో ప్రజలకు నీటి సమస్యకు పరిష్కారం లభించిందని అన్నారు. వార్డు ప్రజలు మంత్రి హరీశ్ రావుకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏ.ఈ. అన్వేష్ రెడ్డి, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, వార్డు ప్రజా ప్రతినిధులు యాదగిరి, గంధం రాజు తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్మీడియట్ అడ్మిషన్కు మోడల్ స్కూల్ ఆహ్వానం

- ప్రిన్సిపాల్ తాలూకా యజ్ఞశ్రీ

నవతెలంగాణ- దౌల్తాబాద్



పదో తరగతి ఉత్తీర్ణులై విద్యార్థులు ఆంగ్ల విద్యాభ్యసన కొరకు దౌల్తాబాద్ మోడల్ పాఠశాలలో అడ్మిషన్లు ప్రారంభం అయ్యాయని మోడల్ కళాశాల ప్రిన్సిపల్ తాలుకా యజ్ఞశ్రీ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇంటర్మీడియాట్ ప్రథమ సంవత్సరం ఆంగ్ల మధ్యంలో చేరాలనుకునే విద్యార్థిని విద్యార్థులకు చక్కటి అవకాశాన్ని ప్రభుత్వం కల్పించిందని ఈ నెల 20వ తేదీ నుంచి 25వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చేరే విద్యార్థిని విద్యార్థుల కోసం తెలంగాణ మోడల్ స్కూల్ సిద్ధంగా ఉందని ఆమె తెలిపారు. మోడల్ కళాశాలలో ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, ఎంఈసి గ్రూపులలో ఒక్కో గ్రూపులో 40 సీట్లు ఉంటాయని పేర్కొన్నారు. పూర్తి వివరాలను వెబ్సైట్ ద్వారా తెలుసుకోవచ్చని సూచించారు.

గొల్ల కురుమల అభివృద్ధి కోసం ప్రభుత్వం కృషి

- మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్



గొల్ల కురుమల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని హుస్నాబాద్ మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న అన్నారు శుక్రవారం హుస్నాబాద్ మండల పరిషత్, ఆరేపల్లి యాదవ కమ్యూనిటీ భవనంలో వేరువేరుగా రెండో విడత గొర్ల పంపిణీపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 75% సబ్సిడీతో ప్రతి గొల్ల కురుమలకు గొర్లను అందిస్తుందన్నారు. గొల్ల, కురుమలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న చేయూతను ప్రతి గొల్ల కురుమ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ ఏడి వెంకటరెడ్డి, పశువైద్యాధికారి అజయ్, కౌన్సిలర్లు మ్యాదరబోయిన వేణు, దొడ్డి శ్రీనివాస్ వల్లపు రాజు , కో ఆప్షన్ సభ్యులు ఐలేని శంకర్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ చెన్న బోయిన దేవేందర్, అరపల్లి గొర్ల పెంపకం దార్ల సహకార సంఘం అధ్యక్షులు కాశ బోయిన సంపత్, హుస్నాబాద్ గొర్ల పెంపకం దారుల సహకార సంఘం అధ్యక్షులు చౌదరి అశోక్ యాదవ్, యాదవ సంఘం అధ్యకుడు గొర్ల కొమురయ్య,గొర్ల పెంపకం దారులు గొర్ల ఆశయ్య, గొర్ల వెంకన్న, కాశబోయిన మల్లేశం, దొంతర బోయిన శ్రీనివాస్, గడ్డం కొమురయ్య, కాశ బోయిన రవీందర్, అవుకు వెంకన్న, ముడిక సంపత్ , నారాయణ , శరభందం తదితరులు పాల్గొన్నారు.

ఎండ తీవ్రత వల్ల సమయపాలన పాటించాలి

నవతెలంగాణ-నంగునూరు



ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున వడ్ల కొనుగోలు కేంద్రాల్లోని రైతులు, హమాలీలు సమయపాలన పాటించుకుంటూ వేయాలని సోసైటి చైర్మన్ ఎల్లంకి మహిపాల్ రెడ్డి అన్నారు. మంత్రి హరీష్ రావు ఆదేశాల మేరకు పాలమాకుల సోసైటి చైర్మన్ ఎల్లంకి మహిపాల్ రెడ్డి అంక్షాపూర్, నాగరాజుపల్లి ధాన్యం కొనుగోలు కేంద్రాలను శుక్రవారం సందర్శించారు.ఈసందర్భంగా మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున తగిన జాగ్రత్తలు తీసుకుంటూ రైతులు, హమాలీలు ఉదయం, సాయంత్రం వేళలో పనులు చేసుకోవాలని సూచించారు. రైతులు తమ ధాన్యం కాంటాలు అయిన వెంటనే ఆధార్, బ్యాంక్ అకౌంట్, భూమి పట్ట పాసు బుక్ జిరాక్స్‌లు వెంటనే సెంటర్ నిర్వాహకులకు అందజేయాలని తెలిపారు.ఒక లారీలో 6 నుండి 8 మంది రైతుల ధాన్యం పడుతుందని, లారీలో పోయిన ధాన్యానికి సంబంధించి రైతులు అందరూ జిరాక్స్ లు ఇవ్వాలి ఏ ఒక్క రైతు జిరాక్స్ లు ఇవ్వకున్నా ఆ లారీకి సంబంధించి రైతులకు డబ్బులు జమ కావడంలో జాప్యం జరుగుతుందన్నారు. సెంటర్ నిర్వాహకులు ఎలాంటి జాప్యం లేకుండా చూడాలని సూచించారు.

గోదాముల ముందు అంగడికిష్టాపూర్ గ్రామస్తుల నిరసన



నవతెలంగాణ-మర్కుక్

సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలంలోని అంగడికిష్టాపూర్ గ్రామస్థులు అక్కారం, అంగడికిష్టాపూర్ గ్రామ శివారులో గల గోదాముల నుంచి లక్క పురుగులు రాకుండా అరికట్టాలని శుక్రవారం నిరసన చేపట్టారు. గత పదిహేను రోజులు నుంచి లక్క పురుగుల దాడికి నిద్రలేకుండా జాగారం చేయాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. అంగడికిష్టాపూర్ సర్పంచ్ దుద్దెడ లక్ష్మీ రాములు గౌడ్ గోదాం నిర్వహకులతో ఫోన్‌లో మాట్లాడారు. దీంతో నిర్వహకులు పురుగులు రాకుండా రసాయన మందులను పిచికారి చేసి లక్క పురుగులు రాకుండా అరికడాతామని చెప్పారు.లక్క పురుగులు రావడం పునరా వృతం అయితే గోదాములకు తాళం వేస్తామని గ్రామస్థులు హెచ్చరించారు

వడదెబ్బతో హమాలీ కార్మికుడి మృతి





నవతెలంగాణ-దుబ్బాక రూరల్ వడదెబ్బతో హమాలీ కార్మికుడు ఎమ్మ వెంకటయ్య(45) మృతి చెందాడు. ఈ ఘటన సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం పద్మశాలి గడ్డ గ్రామపంచాయతీ పరిధిలోని నర్లెంగడ్డలో శుక్రవారం జరిగింది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం ఇదే గ్రామనికి చెందిన ఎమ్మ వెంకటయ్య-ఉప్పలవ్వ దంపతులు.వృత్తి రీత్యా హమాలీ కూలీ పనులు చేస్తుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. వీరికి 4 గురు ఆడపిల్లలు సంతానం.. కాగా ఇద్దరి పిల్లల పెళ్లిళ్లు చేశారు.ఐతే గత కొన్నిరోజులుగా ఎండ తీవ్రంగా కొడుతుండటంతో పని ప్రదేశంలో వెంకటయ్య అస్వస్థతకు గురయ్యాడు.దీంతో సిద్దిపేట జిల్లా ఏరియా ఆస్పత్రికి తరలించగా గత వారం రోజుల నుండి చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు. వెంకటయ్య కుటుంబం నిరుపేద కుటుంబం కావడంతో వారిని ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

సుందరయ్య జీవితం యువతకు ఆదర్శం

- సమానత్వానికి నిలువెత్తు నిదర్శనం సుందరయ్య
- సుందరయ్య ఆశయాలను కొనసాగించాలి
- సుందరయ్యకు ఘన నివాళి

















నవతెలంగాణ-దుబ్బాక

సామాజిక, ఆర్థిక, రాజకీయ, కుల అసమానతలకు వ్యతిరేకంగా పోరాడిన మహనీయుడు పుచ్చలపల్లి సుందరయ్య, ఆయన అందరికీ ఆదర్శప్రాయుడని సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి. భాస్కర్ స్పష్టం చేశారు. శుక్రవారం దుబ్బాక పురపాలిక కేంద్రంలో సీపీఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 38వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు.అనంతరం సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జి.భాస్కర్ మాట్లాడుతూ....దక్షిణభారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత,తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి నాయకత్వం వహించిన మహనీయుడు కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య అని తెలిపారు. పార్లమెంట్, అసెంబ్లీలకు సైతం సైకిల్‌పై వెళ్లిన గొప్ప మహనీయుడని, నిరాడంబర వ్యక్తి అని కొనియాడారు. ఆ రోజుల్లో జరుగుతున్న అణిచివేత దోపిడీకి వ్యతిరేకంగా సామాజిక, ఆర్థిక, రాజకీయ కుల అసమానతలకు వ్యతిరేకంగా పోరాడిన మహనీయుడన్నారు. దేశంలో ప్రజా సమస్యల పరిష్కారం అంతిమంగా కమ్యూనిస్టు పార్టీతోనే సాధ్యమని నమ్మిన నాయకుడని కొనియాడారు. దేశంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం కార్పోరేట్, మతోన్మాద విధానాలతో ప్రజల మధ్యన వైశమ్యాలు రెచ్చగొడుతుందని మండిపడ్డారు. దేశ సంపదను, ప్రజల కష్టాన్ని దోచుకుంటూ కార్పోరేట్ ధనవంతులకు దోచిపెడుతున్న దుర్మార్గమైన పాలన నేడు దేశంలో కొనసాగుతుందని విమర్శించారు. బీజేపీ మతోన్మాద విధానాలను ప్రజలందరూ ఐక్యమత్యంగా తిప్పికొట్టాలని కోరారు. పుచ్చలపల్లి సుందరయ్య ఆశయ సాధన కోసం ఈ ప్రాంతంలో సీపీఎం పార్టీని నిర్మించేందుకు కృషి చేస్తున్నామని, ప్రజలందరూ ఆదరించాలని కోరారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం సామాజిక, ఆర్థిక, రాజకీయ, కుల అసమానతలను నిర్మూలించేందుకు ఐక్యం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) పార్టీ దుబ్బాక మండల నాయకులు కొంపల్లి భాస్కర్, లక్ష్మీనారాయణ, బత్తుల రాజు, బండారి మహేష్, మెరుగు రాజు, మల్లేశం, ఎండి సాజిద్ తదితరులున్నారు.

నవతెలంగాణ-కొండపాక

పుచ్చలపల్లి సుందరయ్య 38వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం ఆయన ఫోటోకు పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యుడు అమ్ముల బాల్ నర్సయ్య మాట్లాడుతూ సుందరయ్య జీవన విధానంలో అది స్వాతంత్ర సంగ్రామమైనా, తెలంగాణ సాయుధ పోరాటమైన, వాటి నిర్మాణమైన, పార్లమెంటరీ రాజకీయాలైనా, ప్రతి దశలోనూ ఆయన ప్రజలతో మమేకమైన తీరు మనలను ఉత్తేజపరుస్తుందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం సుందరయ్య చూపిన మార్గంలో ముందుండాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు మూడోజు కనకాచారి, తాటోజు రవీంద్ర చారి, కొమురవెల్లి కనకయ్య, సిఐటియు మండల సహాయ కార్యదర్శి బర్మ కొమురయ్య సీపీఐ(ఎం) పార్టీ వెలికట్ట శాఖ సభ్యులు అమ్ముల పెద్ద పరుశరాములు, కిషన్, నర్సయ్య పాల్గొన్నారు

నవతెలంగాణ-బెజ్జంకి

తన పేరులోని 'రెడ్డి' పదాన్ని తొలగించుకుని అందరూ సమానమేనని చాటి చెప్పి సమానత్వానికి నిలువెత్తు నిదర్శనంగా పుచ్చలపల్లి సుందరయ్య నిలిచారని, ఆయన స్ఫూర్తితో ప్రజాస్వామ్య పరిరక్షణకు ఉద్యమించాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి తిప్పారపు శ్రీనివాస్ ప్రజలకు సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యలయం వద్ద సీపీఐ(ఎం) అధ్వర్యంలో సుందరయ్య వర్ధంతి దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి సీపీఐ(ఎం) నాయకులు, స్థానికులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. సుందరయ్య హంగు ఆర్భాటాలు లేకుండా సాదాసీదాగా జీవనం గడుపుతూ రాజ్యసభకు ఎన్నికై ప్రజా సమస్యల పరిష్కారం కోసం అహర్నిశలు పాటు పడ్డారన్నారు. నేటి ప్రజాప్రతినిధులు హంగు ఆర్భాటాలకు ప్రథమ ప్రాధాన్యతనిస్తూ ప్రజా సమస్యల పరిష్కారంలో అట్టడుగు స్థాయికి దిగజారిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. సుందరయ్య స్ఫూర్తిని కొనసాగించాలని ప్రజాప్రతినిధులకు శ్రీనివాస్ సూచించారు. సీపీఐ(ఎం)నాయకులు బోనగిరి లింగం, నంగ ఎల్లయ్య, బోనగిరి అంతయ్య, గ్రామ పంచాయతీ సిబ్బంది బోనగిరి లక్ష్మన్, సంపత్, నర్సయ్య, మొండయ్య, బాలయ్య, కనుకయ్య తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-కొమురవెల్లి

పుచ్చలపల్లి సుందరయ్య ఆశయాలను కొనసాగించాలని సీపీఐ(ఎం) పార్టీ మండల కార్యదర్శి శెట్టిపల్లి సత్తిరెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో పుచ్చలపల్లి సుందరయ్య 38వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రామ్ సాగర్ సర్పంచ్ తాడూరి రవీందర్, జిల్లా కమిటీ సభ్యులు కృష్ణారెడ్డి, సనాది భాస్కర్, అత్తినీ శారద, మండల కమిటీ సభ్యులు తేలు ఇస్తారి, దాసరి చక్రపాణి, రవీందర్, పద్మ, విఘ్నేశ్వరి లావణ్య, బాలరాజు, నిర్మల, ఆరుట్ల రవీందర్ తదితరులు పాల్గొన్నారు

నవతెలంగాణ-మద్దూరు

మద్దూరు మండల కేంద్రంలో పుచ్చలపల్లి సుందరయ్య 38వ వర్ధంతిని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఆలేటి యాదగిరి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుచ్చలపల్లి సుందరయ్య చేసిన సేవలు మరువలేవన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు తదితరులు పాల్గొన్నారు

నవతెలంగాణ-గజ్వేల్

పుచ్చలపల్లి సుందరయ్య 38వ వర్ధంతి సందర్భంగా సీపీఐ(ఎం) గజ్వేల్ మండల కమిటీ ఆధ్వర్యంలో సుందరయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సీపీయం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సందబోయిన ఎల్లయ్య మాట్లాడుతూ సుందరయ్య, రెడ్డి భూస్వామ్య కుటుంబంలో జన్మించినా పేరులో రెడ్డిని తొలగించి సాధారణ జీవితం గడిపారన్నారు. తనకు వచ్చిన భూమిని మొత్తం గ్రామంలోని నిరుపేదలకు పంచారన్నారు. చిన్ననాటి నుంచి అంటరాని తనానికి వ్యతిరేకంగా, కూలి పెంపు కోసం 1942లో వ్యవసాయ కార్మిక సంఘాన్ని ఏర్పాటు చేశారన్నారు. మొట్టమొదటి పార్లమెంట్ ప్రతిపక్ష పార్టీ నాయకుడుగా ఉంటూ ప్రభుత్వానికి అనేక సూచనలు సలహాలు చేశారన్నారు. స్వాతంత్ర సమరయోధునిగా తెలంగాణ సాయుధ పోరాటంలో పాల్గొని నైజాం నిరంకుశ విధానానికి వ్యతిరేకంగా ప్రజలను సమీకరించి పోరాటం చేశాడన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు రంగారెడ్డి, బండ్ల స్వామి, నరసింహారెడ్డి, లింగం వెంకట చారి ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-చేర్యాల

కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య చూపిన మార్గంలో మనమంతా నడవాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షురాలు దాసరి కళావతి కోరారు. సుందరయ్య 38వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయ ఆవరణలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మండల కేంద్రంలోని దళితవాడలో సిఐటియు ఆధ్వర్యంలో సహపంక్తి భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కళావతి మాట్లాడుతూ సుందరయ్య అనుసరించిన మార్గంలో కుల మతాల ను పక్కన పెట్టి ప్రతి ఒక్కరూ మానవత్వాన్ని ప్రదర్శించాలని, సాటి మానవున్ని గౌరవించి ఆత్మాభిమానంతో గర్వంగా జీవించే పరిస్థితికి భిన్నంగా వ్యవహరిస్తున్న నేటి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై సుందరయ్య అనుసరించిన బాటలో ముందుకు సాగాలన్నారు. గతంలో దళితులను అంటరానివారని అగ్ర కులాలు వ్యవహరించిన సందర్భంలో పుచ్చలపల్లి సుందరయ్య దళితులను ఏకం చేసి క్రమ క్రమంగా మార్పులు తేవడానికి అనేక పోరాటాలు నిర్వహించారని తెలిపారు. విశ్వహిందూ పరిషత్, ఆర్ఎస్ఎస్ సంస్థలు ముస్లిం మైనార్టీలపై హిందూ దళితులపై అనేక అఘాయిత్యాలకు పాల్పడుతున్నారన్నారు. కార్మికులు సంఘటితమై పోరాడాలన్నారు. నేడు అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని తొలగించి మనువాదాన్ని రాజ్యాంగం స్థానంలో తేవాలని తహతహలాడుతున్నారని ఈ బీజేపీ నిర్వహిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై మతోన్మాదంపై పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఇప్పకాయల శోభ, పట్టణ కన్వీనర్ రాళ్ల బండి భాస్కర్, మండల కన్వీనర్ రేపాక కుమార్, బోయిని మల్లేశం, దొనికల కనకవ్వ, మేడిపల్లి చందు, చెక్క యాదగిరి, పొనుగోటి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

నవతెలంగాణ-దుబ్బాక రూరల్

దక్షిణభారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి నాయకత్వం వహించిన మహనీయుడు కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య సేవలు అనిర్వచనీయమైన సీపీఐ(ఎం) దుబ్బాక మండల కమిటీ సభ్యులు ఎండీ సాధిక్ అన్నారు. కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 38వ వర్ధంతి సందర్భంగా సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం గంభీర్‌పూర్ గ్రామంలో శుక్రవారం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ మాట్లాడుతూ పార్లమెంటకు అసెంబ్లీకి సైతం సైకిల్ పైన వెళ్లిన గొప్ప మహనీయుడని, పుచ్చలపల్లి సుందరయ్య నిరాడంబరమైన వ్యక్తి అని కొనియాడారు.ఆనాటి రోజుల్లో జరుగుతున్న అణిచివేత దోపిడీకి వ్యతిరేకంగా సామాజిక, ఆర్థిక, రాజకీయ కుల అసమానతలకు వ్యతిరేకంగా పోరాడారని తెలిపారు. దేశంలో ప్రజా సమస్యల పరిష్కారం అంతిమంగా కమ్యూనిస్టు పార్టీతోనే సాధ్యమని నమ్మిన నాయకుడన్నారు. కానీ నేడు దేశంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్పోరేట్, మతోన్మాద విధానాలతో ప్రజల మధ్యన చిచ్చుపెడుతూ, దేశ సంపదను కార్పొరేట్ ధనవంతులకు దోచిపెడుతున్న దుర్మార్గమైన పాలన దేశంలో కొనసాగుతుందని విమర్శించారు. బిజెపి మతోన్మాదానికి ప్రజలందరూ ఐక్యతతో వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కమిటీ సభ్యులు సాదిక్, ప్రశాంత్, దినేష్ అరవింద్ ,అసిఫ్ ,యాకుబ్ పాల్గొన్నారు.

క్షేత్రస్థాయి వైద్యసేవల పర్యవేక్షణ కోసమేజన ఆరోగ్య సమితి కమిటీలు

నవతెలంగాణ-మర్కుక్

గ్రామీణ ప్రాంత ప్రజల ఆరోగ్యం కోసమే ప్రభుత్వం పల్లె దవాఖానాలు ఏర్పాటు చేసి, జన ఆరోగ్య సమితి కమిటీలు ఏర్పాటు చేస్తున్నట్లు మర్కుక్ వైస్ ఎంపీపీ మంద బాల్ రెడ్డి, మర్కుక్ మండల వైద్యాధికారి డా.శశిశ్రీ తెలిపారు. శుక్రవారం అంగడికిష్టాపూర్, గణేష్ పల్లి, చేబర్తి గ్రామాలకు గాను పల్లె దవాఖానా కేంద్రాన్ని చేబర్తి గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసి, జన ఆరోగ్య సమితి కమిటీని చేబర్తి సర్పంచ్ ఎర్రబాగు ఆశోక్ అధ్యక్షతన ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు క్షేత్రస్థాయిలో ప్రజలకందే వైద్యసేవల పర్యవేక్షణ జన ఆరోగ్య సమితి కమిటీ అద్వర్యంలో ఆరోగ్య కేంద్రాల్లో నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయా లేదో పర్యవేక్షిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో అంగడికిష్టాపూర్ సర్పంచ్ దుద్దెడ లక్ష్మీ రాములు గౌడ్, గణేష్ పల్లి సర్పంచ్ మెతుకు మంజుల శ్రీరాములు, ఎంపీటీసి గోలి నరేందర్, చేబర్తి ఉపసర్పంచ్ గుర్రాల స్వామి, పంచాయతీ కార్యదర్శి సిద్దేశ్వర్, ఏఎన్ఎం బిఫాషా, ఆశావర్కులు లత, భారతి, సునీత, తదితరులున్నారు.



ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది

నవతెలంగాణ-మిరుదొడ్డి

రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని వైస్ ఎంపీపీ పోలీస్ రాజులు అన్నారు. శనివారం మిరుదొడ్డి మండలం అల్వాల గ్రామంలోని ఐకెపి కొనుగోలు కేంద్రాన్ని ఆయన సందర్శించారు. అనంతరం ఆయన రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొనుగోలు కేంద్రం వద్ద రైతులకు ఎలాంటి సమస్య ఉన్న వెంటనే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. రైతులు ఐకెపి కొనుగోలు కేంద్రం వద్ద విద్యుత్ స్తంభాలు లేక ఇబ్బందులకు గురవుతున్నారని చెప్పడంతో వెంటనే సంబంధిత విద్యుత్ అధికారులతో మాట్లాడి రెండు మూడు రోజులు విద్యుత్ సమస్య పరిష్కరిస్తామని రైతులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కిష్టయ్య ,వార్డు సభ్యులు శ్రీనివాస్ ,బొమ్మ రాములు, ఏపిఎం కృష్ణారెడ్డి, సీసీ బాలరాజు, సిబ్బంది యమునా తో పాటు తదితరులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే లక్ష్యంగా కృషి చేస్తున్న ప్రభుత్వం

నవతెలంగాణ-మిరు దొడ్డి

రైతు సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని సర్పంచ్ బాల్ నరసింహులు అన్నారు. శుక్రవారం మిరుదొడ్డి మండలం లింగుపల్లి గ్రామంలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకొని, ప్రభుత్వ గిట్టుబాటు ధర పొందాలన్నారు. గతంలో ఏ ప్రభుత్వం రైతు సంక్షేమానికి కృషి చేసింది లేదన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రైతుల కోసం సంక్షేమ పథకాలు తీసుకు వచ్చిందన్నారు. రైతు సంక్షేమానికి కృషి చేస్తున్న సీఎం కేసీఆర్‌కు రైతులు ఎల్లప్పుడూ రుణపడి ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివో ఏ మహేష్ వివో లీడర్లు గాలవ నరసవ్వ గ్రామస్తులు రమేష్ ,యాదగిరి, బాబు, స్వామి తదితరులు పాల్గొన్నారు.



యువకులు క్రీడల్లో ప్రతిభ కనపర్చాలి

- వైస్ ఎంపీపీ బాసిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి.

నవతెలంగాణ-తొగుట

యువకులు ఆటల్లో ప్రతిభ కనపరిచి జాతీయ, అంతర్జాతీయ స్థాయికి ఎదగాలని వైస్ ఎంపీపీ బాసిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. శుక్రవారం మండలంలోని కాన్గల్ గ్రామంలో గణేష్ యూత్ క్రికెట్ అసోసియేషన్, యూత్ సభ్యులకు దాదాపు రూ.25 వేల విలువ చేసే క్రికెట్ కిట్టు, జెర్సీలు, క్రీడా సామగ్రి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లడుతూ యువత క్రీడల్లో రాణించాలన్నారు. మంచి ప్రతిభ కనపరిచి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలన్నారు. యువకులు చదువుతో పాటు ఆటలు సమానంగా ఉండలని తెలిపారు. యువత క్రీడారంగంలో మెరుగైన ఆటలు ప్రదర్శిస్తే స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాలు లభిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ అద్యక్షులు మరుపల్లి రమేష్ గౌడ్, ఉపాద్యక్షులు నిమ్మరాజు నరేష్ యూత్ సభ్యులు వైస్ ఎంపీపీని శాలువతో సన్మానించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తొగుట ఏఎంసి చేర్మెన్ దొమల కొమురయ్య, గ్రామ సర్పంచ్ ప్రెమల చంద్రారెడ్డి, ఉప సర్పంచ్ మాదారం మల్లయ్య, బిఆర్ఎస్ గ్రామ కమిటి అద్యక్షులు మూడికె కనకయ్య,యూత్ సభ్యులు మహిపాల్ రెడ్డి, బాల్ రాజు, నర్సింలు పాల్గొన్నారు.



పంచాయతీ రాజ్ నిధులతో లింగంపేట రోడ్

నవతెలంగాణ-తొగుట



గత కొన్నేళ్లుగా రోడ్ గుంతల మాయం కావడంతో అనేక ఇబ్బందులు పడ్డామని సర్పంచ్ మంగ రేణుకా నర్సింలు అన్నారు. శుక్రవారం మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి సహకారంతో పంచాయతీ రాజ్ రోడ్డు రినివల్ పనులు ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ రోడ్ పూర్తిగా గుంతల మాయం కావ డంతో గ్రామ ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నామని తెలిపారు. మల్లన్నసాగర్ ప్రాజెక్టు నిర్మాణ సమయంలో టిప్పర్లతో నల్ల మట్టి తరలించడం వల్ల రోడ్డు పూర్తిగా ధ్వంసం అయిందన్నారు. రోడ్ రినివల్ కోసం నిధులు మంజూరు చేసిన సిఎం కెసిఆర్,మంత్రి హరీశ్ రావు,ఎంపీ కొత్త ప్రభా కర్ రెడ్డి కి సర్పంచ్, గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దాసరి సుద ర్శన్, గ్రామ బీఆర్ఎస్ నాయకులు ఐలయ్య,మంగ యాదగిరి,కొలుగురు కరుణాకర్ సంకుర్తి లక్ష్మన్, పోచయ్య,యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

ఆయిల్ పామ్ సాగుతో అధిక లాభాలు

నవతెలంగాణ-మర్కుక్

ఆయిల్ పామ్ పంటల చట్టము 1993 ద్వారా ఆల్ రైతుల ప్రయోజనాల పరిరక్షణ కల్పించబడుతుందని మర్కుక్ మండల వ్యవసాయాదికారి డా.నాగేందర్ సూచించారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ అయిల్ ఫామ్ గెలలు కొనుగోలులో దళారి వ్యవస్థ లేదని, నేరుగా ప్రభుత్వ రంగ సంస్థ రైతులు పండించిన ఆయిల్ ఫామ్ గెలలను కొనుగోలు చేస్తుందన్నారు. ఖచ్చితమైన మార్కెట్ వ్యవస్థ ఆయిల్ ఫామ్ రైతులకు నేరుగా వారి బ్యాంకు ఖాతాలలో అమ్మిన జిల్లాలకు నగదు చెల్లింపులు జరుగుతాయన్నారు. మన రాష్ట్రానికి సుమారు 3.66 లక్షల టన్నుల పామ్ ఆయిల్ అవసరం కాగా ప్రస్తుతం 39,346 టన్నులు మాత్రమే ఉత్పత్తి జరుగుతుందని,ఈ కొరతను అధిగమించడానికి 2.5 లక్షల ఎకరాల ఆయిల్ ఫామ్ సాగుల్ చేయవలసి అవసరముందన్నారు.



అంధత్వం నివారణ కోసం కంటి వెలుగు

- మున్సిపల్ చైర్మన్ రాజమౌళి

నవతెలంగాణ-గజ్వేల్

అంధత్వ నివారణ కోసం కంటి వెలుగు అని మున్సిపల్ చైర్మన్ రాజమౌళి అన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించి కంటి సమస్యలతో బాధపడుతున్న వారికి ఉచితంగా కంటి అద్దాలను పంపిణీ చేయడం జరుగుతుందని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి గుప్తా అన్నారు. సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని 17వ వార్డులో విశ్రాంత ఉద్యోగుల భవనం వద్ద రెండో విడత కంటి వెలుగు పరీక్షా కేంద్రాన్ని స్థానిక కౌన్సిలర్ దుబ్బాల లక్ష్మీ కిషన్ రెడ్డితో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ రాజమౌళి గుప్తా మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన తెలంగాణ రాష్ట్ర నిర్మాణం కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య కంటి వెలుగు కేంద్రాలు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఉమర్, రిటైర్డ్ ఎంప్లాయిస్ అధ్యక్షులు రవీందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి నాగేశ్వర్ రావు, రిటైర్డ్ ఎంప్లాయిస్, నాయకులు పాల్గొన్నారు.





నవతెలంగాణ-నంగునూరు

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కంటి వెలుగు పథకంతో పేద ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని మాజీ ఎంపీపీ శ్రీకాంత్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ రాగుల సారయ్యలు అన్నారు. శుక్రవారం నంగునూరు మండల పరిధిలోని ఖాతా, ఘణపూర్ గ్రామాలలో కార్యక్రమాన్ని ప్రారంభించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రి హరీష్ రావు సహకారంతో మండలంలోని అన్ని గ్రామాలలో కంటి వెలుగు శిబిరాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆయా గ్రామాల్లో కంటి వెలుగు శిబిరాలు విజయవంతమై మరిన్ని గ్రామాల్లో శిబిరాలు నడుస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం ఉచితంగా మందులను పంపిణీ చేయడంతో పాటు కళ్లద్దాలను ఉచితంగా ఆపరేషన్లు కూడా చేయడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని గ్రామీణ ప్రజల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు బత్తుల రజిత తిరుపతి, చల్ల దశమంత రెడ్డి, ఎంపీటీసీ పబ్బతి ప్రియాంక రాజిరెడ్డి, రైతుబంధు మండల శాఖ అధ్యక్షుడు బద్దిపడ కిష్టా రెడ్డి, వైద్య సిబ్బంది, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక



నవతెలంగాణ-సిద్దిపేట

ఎస్సీ ఉపకులాల హక్కుల పోరాట సమితి ఉమ్మడి మెదక్ జిల్లా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు రాష్ట్ర అధ్యక్షులు బైరి వెంకటేశం మోచి తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులుగా పిన్నింటి దాసు చిందు, ప్రధాన కార్యదర్శిగా ఎర్వుల నాగరాజు మాలజంగం, ఉపాధ్యక్షులుగా-శాఖమూరి యాదగిరి హెూలియదాసరి, పస్తం రవి బుడగజంగం, ఉప్పునూతల మల్లేశం బైండ్ల, బుడాల సత్యరాజ్ మాలజంగం, కొండ్లపు ప్రభాకర్ మోచి, మేడిపల్లి ప్రభాకర్ చిందు, బచ్చలి బాబు బైండ్ల, కర్నెకంటి రాజు డక్కలి, కోశాధికారి గా బైరి ప్రభాకర్ మోచి, కార్యవర్గ సభ్యులుగా మోతె మహేష్ బుడగజంగం, సింది శ్రీనివాస్ మోచి, పిల్లిట్ల విధుమౌళి చిందు, పత్రి కుమార్ మాదిగ జంగం, నిమ్మల నరేష్ హెూలియదాసరి, అనిల్ గోసంగి, పిన్నింటి బిక్షపతి చిందులను ఎన్నుకున్నట్లు తెలిపారు. నూతన కమిటీకి నియామక పత్రాలను అందజేశారు.

రాష్ట్ర మత్స్య సహకార సంఘం చైర్మెన్‌కు సన్మానం



నవతెలంగాణ-మిరుదొడ్డి

తెలంగాణ రాష్ట్ర నూతన మత్స్య సహకార సంఘం చైర్మెన్‌గా పిట్టల రవీందర్ ముదిరాజ్‌ను ఎన్నుకోవడం గర్వకారణం ముదిరాజ్ సంఘం సభ్యులు బైరయ్య అన్నారు. శుక్రవారం హైదరాబాద్‌లో ఆయనను కలుసుకుని సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు. పిట్టల రవీందర్‌ని ఎన్నుకోవడం పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు ,మత్స్య శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ నెల 22 పిట్టల రవీందర్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి మండలంలోని మత్స్యకారులు,ముదిరాజ్ సంఘం సభ్యులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మిరుదొడ్డి మండల ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు అయిల విద్య సాగర్ మిరుదొడ్డి ముదిరాజ్ సంఘం అధ్యక్షులు కుమ్మరి శివయ్య, తుమ్మల ప్రశాంత్, నాయకులు గొట్టం బైరయ్య,చిగురు శ్రీనివాస తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యమే మహాభాగ్యం



నవతెలంగాణ-సిద్దిపేట

ఆరోగ్యం బాగుంటేనే అందరు బాగుంటారని, ఆరోగ్యమే మహాభాగ్యమని కౌన్సిలర్ ఎడ్ల అరవింద్ రెడ్డి, బి ఆర్ ఎస్ పట్టణ అధ్యక్షులు కొండం సంపత్ రెడ్డి, మంత్రి ఓ ఎస్ డి బాలరాజులు అన్నారు. లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 22వ వార్డులో హరిప్రియ నగర్ కాలనీ టీఎన్జీ ఓ భవనంలో అద్వైత హాస్పిటల్ ఆయుర్వేదిక్ , హెూమియోపతి వారి సహకారంతో ఉచిత మెగా హెల్త్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పన్యాల శ్రీనివాస్ రెడ్డి, వల్లపు రెడ్డి రామి రెడ్డి, హనుమంత రెడ్డి, నరసింహారెడ్డి, బూర మల్లేశము, నర్ర భాస్కర్ రెడ్డి, పన్యాల అశోక్ రెడ్డి, తిరుపతి, కిషోర్ ,లగిశెట్టి నర్సింలు , చింత భాస్కర్ , డాక్టర్స్ గాయత్రి, కృష్ణమూర్తి , మనోహర్, శ్రీజ, మణికంఠ, కృష్ణ , శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ



నవతెలంగాణ-దౌల్తాబాద్

మండలంలోని మండల ఉప్పరి పల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు రాజా లింగం గౌడు మాతృమూర్తి పోచమ్మకు సిద్దిపేటలో సాయి కృష్ణ ఆస్పత్రిలో కంటి శస్త్ర చికిత్స జరిపారు. విషయం తెలుసుకుని శుక్రవారం బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు సోలిపేట సుజాత రామలింగారెడ్డి బాధితురాలిని పరామర్శించారు.

బీజేపీ ఎంపీ బ్రిజు భూషణ్‌ను వెంటనే అరెస్టు చేయాలి

- మహిళా సంఘం రాష్ట ఉపాధ్యక్షురాలు ఆశాలత

నవతెలంగాణ-కొమురవెల్లి



అంతర్జాతీయ అవార్డు గ్రహీతలైన మహిళ రెజ్లర్ల మీద రెజ్లర ఫెడరేషన్ అధ్యక్షులు బ్రి జూ భూషణ్ చరణ్ సింగ్ లైంగిక వేధింపులకు పాల్పడ్డాడని ఆయన మీద చట్టరీత్య చర్యలు తీసుకోవాలని మహిళా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆశాలత అన్నారు. శుక్రవారం బిజెపి ఎంపీ భూషణ్‌పై చర్యలు తీసుకోవాలని సిద్దిపేట జిల్లాలోని కొమురవెల్లిలో సంతకాల సేకరణ చేపట్టి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రధానమంత్రి అయిన తర్వాత మహిళలపై దాడులు పెరిగాయని మహిళలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. అంతర్జాతీయ అవార్డులు పొందిన రెజ్లర్లకే న్యాయం జరగనప్పుడు సాధారణ మహిళల పరిస్థితి ఏంటి అని ఆమె అన్నారు దీనిపై ప్రధాని నోరు విప్పి రెజ్లర్లను లైంగిక వేధింపులకు గురిచేసిన వ్యక్తిని వెంటనే అరెస్టు చేయాలని ఆమె డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మహిళా సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సింగరేణి నవీన అత్తిని శారద ఐద్వా జిల్లా కమిటీ సభ్యులు మంజులత, శోభ, విఘ్నేశ్వరి, పద్మ ,లావణ్య ,నరసవ్వ, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

రేబర్తిలో సామూహిక ఇంకుడు గుంత పనులు ప్రారంభం

నవతెలంగాణ-మద్దూరు



మండలంలోని రేబర్తి గ్రామంలో ఎస్సీ కాలనీలో సామూహిక ఇంకుడు గుంత పనులను పంచాయతీ కార్యదర్శి మాధవ్ జాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి మాధవ్ జాదవ్ మాట్లాడుతూ గ్రామంలో మురుగనీరు వృధాగా ప్రవహించడం వల్ల దోమలు వృద్ధి చెంది ప్రజలు అనారోగ్యానికి గురి అవుతారు కాబట్టి మొదట ఎస్సీ కాలనీలో సామూహిక ఇంకుడు గుంత పనులను ప్రారంభించినట్లు ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

1వ వార్డులో ప్రత్యేక పరిశుధ్య కార్యక్రమం ప్రారంభం

నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్



పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రత్యేక పారిశుద్ధ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు గడ అధికారి ముత్యం రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం గజ్వేల్ మున్సిపల్ పరిధిలోని ఒకటో వార్డులో పారిశుద్ధ కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం మున్సిపల్ శాఖ ఆదేశాల మేరకు గజ్వెల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో పరిశుద్ధంపై స్పెషల్ డ్రైవ్ ప్రారంభించమన్నారు. సీఎం కేసీఆర్ మున్సిపాలిటీ అభివృద్ధిలో అగ్రగామిగా ఉంచడమే అధికారులు రక్షణగా పెట్టుకోవాలన్నారు. ప్రస్తుతం అభివృద్ధిలో గజ్వేల్ మున్సిపాలిటీ 90 శాతం పూర్తయిందన్నారు. మే 19 నుంచి మే 27 వరకు ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం 20 వార్డుల్లో జరుగుతుందని సందర్భంగా తెలిపారు. అనంతరం వార్డుల్లోని సిసి రోడ్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎన్.సి రాజమౌళి, మున్సిపల్ కమిషనర్ బాలకృష్ణ, వెంట కౌన్సిలర్లు పంబాల అర్చన శివ కుమార్, తలకొక్కుల భాగ్యలక్ష్మి దుర్గాప్రసాద్, పార్టీ కార్యకర్తలు, సీనియర్ నాయకులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు రాయితీపై జీలుగా విత్తనాలు

నవతెలంగాణ-తొగుట

రాయితీపై జీలుగా విత్తనాలు అందుబాటులో ఉన్నాయని మండల వ్యవసాయ అధికారి మోహన్ తెలిపారు. శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వం రైతు సోదరుల కోసం 65 శాతం రాయితీపై జీలుగ విత్తనాలు ఆగ్రో రైతు సేవ కేంద్రాలలో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. 30 కిలోల బ్యాగు ధర రాయితీ మినహాయించి రూ.843 చెల్లించాలని సూచించారు. రైతులు వారి పట్టాదార్ పాస్ బుక్, ఆధార్ కార్డు తో వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించి జీలుగ విత్తనాలు పొందాలని తెలిపారు.

జెండా ఊపి సీనియర్ అథ్లెటిక్స్ పోటీలు ప్రారంభం

నవతెలంగాణ-సిద్దిపేట



స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో జిల్లా అథ్లెటిక్స్ ఎంపికలను జెండా ఊపి డివైఎస్ఓ నాగేందర్ , జిల్లా అథ్లెటిక్స్ అధ్యక్షులు గ్యాదారి పరమేశ్వర్, ఎస్‌జిఎఫ్ కార్యదర్శి పన్యాల రామేశ్వర్ రెడ్డిలు ప్రారంభించారు. పోటీలకు జిల్లా నలుమూలల నుండి 120 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. జిల్లా జట్టు కు ఎంపికైన క్రీడాకారులు తుల్జారాం, ప్రవీణ్, సాహితీ, అశ్విని, కల్పన, కళ్యాణి, లీల ఆనంద్, స్వామి ఎంపికయ్యారని జిల్లా అథ్లెటిక్స్ సంఘం ప్రధాన కార్యదర్శి కర్రోల్ల వెంకట స్వామి గౌడ్ తెలిపారు. ఈ నెల 25, 26న ఖమ్మంలో జరిగే రాష్ట్ర స్థాయి సీనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్‌లో పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ అధ్యక్షులు బండరుపల్లీ శ్రీనివాసులు, జిల్లా అథ్లెటిక్స్ సంఘ బాధ్యులు కడకంచి ఉప్పలయ్య, బయ్యారం కనక రెడ్డి, కోనాయగారి ప్రభాకర్, కాళ్లపల్లి కృష్ణకుమార్, నిశాంక్ గౌడ్ , సాయి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ



నవతెలంగాణ-మర్కుక్: మండలంలోని పాములపర్తి గ్రామానికి చెందిన మొద్దు కార్తీక్(18) ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. శుక్రవారం మర్కుక్ ఎంపీపీ తాండ పాండు గౌడ్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి, రూ.5వేల ఆర్థిక సాయం అందజేశారు. ఆయన వెంట బీఆర్ఎస్ పార్టీ గ్రామాధ్యక్షులు పిట్ల మహేష్, నాయకులు మేకల శ్రీనివాస్ ,శ్రీగిరి పల్లి కృష్ణ, అక్కారం నర్సయ్య, కర్రోళ్ల నర్సింలు, కర్రోళ్ల రవి, మొద్దు చంద్రం, మహేష్, నరేష్, రఘుపతి, తదితరులున్నారు.

రూ.66 లక్షలతో సీసీరోడ్లకు భూమి పూజ



నవతెలంగాణ- గజ్వేల్

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డు , 17 వార్డులో లక్ష్మీ ప్రసన్న కాలనీ పిఎన్ఆర్ గార్డెన్ రోడ్డు నుంచి ఎన్టీఆర్ విగ్రహం వరకు వరకు దాదాపు రూ.66 లక్షలతో మంజూరైన సీసీ రోడ్డు పనులను ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి ప్రారంభించారు. మున్సిపల్ పరిధిలో పనులను వెంటనే ప్రారంభించాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, 16వ వార్డు కౌన్సిలర్ తల కొక్కుల భాగ్యలక్ష్మి దుర్గాప్రసాద్, 17వ వార్డు కౌన్సిలర్ లక్ష్మీ కిషన్ రెడ్డి, కౌన్సిలర్ ఉప్పల మెట్టయ్య, బారాస పట్టణ అధ్యక్షుడు నవాజ్ మీరా, నాయకులు ఉమర్ కాలనీవాసులు తదితరులు ఉన్నారుల.

నేడు రైతులకు నకిలీ విత్తనాలపై అవగాహన



నవతెలంగాణ-నార్సింగి

నకిలీ విత్తనాలు, ఎరువులు, నాసిరకం పురుగుల మందులను అమ్ముతూ రైతులను మోసం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని మండల వ్యవసాయ అధికారి యాదగిరి హెచ్చరించారు. శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. శనివారం ఉదయం 10:30 గంటలకు రైతు వేదిక వ్యవసాయ కార్యాలయంలో పోలీస్, వ్యవసాయ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో రైతులకు నకిలీ విత్తనాలు అరికట్టడం, విత్తనాలు కొనేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర విషయాలపై అవగాహన సమావేశం నిర్వహించనున్నారని తెలిపారు. నార్సింగి మండల రైతులు ఈ సమావేశంలో అధిక సంఖ్యలో పాల్గొని లబ్ధి పొందాలని వ్యవసాయ అధికారి రైతులను కోరారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



నవతెలంగాణ- నిజాంపేట

మండల పరిధిలోని నార్లాపూర్ గ్రామంలో స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ పనుల్లో భాగంగా గ్రామంలో పారిశుద్ధ కార్మికులచే మురుగు నీటి కాలువలను శుభ్రం చేయించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచి అమర సేనా రెడ్డి మాట్లాడుతూ గ్రామ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వానా కాలంలో ఎలాంటి అంటూ వ్యాధులు ప్రబలకుండా ముందస్తుగా రాష్ట్ర ప్రభుత్వం స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ కార్యక్రమం మొదలుపెట్టిందన్నారు. రోడ్లను శుభ్రం చేయడయ పిచ్చి మొక్కలను తొలగించడం, గుంతలను పూడ్చడం గ్రామంలో గ్రామ ప్రజలు గ్రామ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి బజారు ప్రశాంత్ గౌడ్ గ్రామ పారిశుద్ధ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు ఆదరణ పెరుగుతుంది



నవతెలంగాణ-నిజాంపేట

మండలంలో కాంగ్రెస్ పార్టీకి ఆదరణ పెరుగుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బక్కన్నగారి లింగం గౌడ్ తెలిపారు. శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్టీ నాయకులు కార్యకర్తలు బలిష్టంగా ఉన్నారన్నారు. అధిష్టానం పార్టీ టిక్కెట్టు ఎవరికి కట్టబెడుతుందో వారికే పూర్తిగా మద్దతు తెలుపుతామన్నారు. జిల్లా అధ్యక్షులు కంఠ రెడ్డి తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీకి ప్రజల ఆదరణ రోజురోజుకు పెరుగుతుందన్నారు. గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలుసైనికుల్లా పనిచేస్తున్నారన్నారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీఅధికారంలోకి రావడం ఖాయం అన్నారు. కాంగ్రెస్ పార్టీలో కొందరు వాళ్ళ వ్యక్తిగత ప్రయోజనాల కోసం పార్టీలో చీలికలు చేస్తున్నారని ఆరోపించారు. ఏది ఏమైనాప్పటికీ కాంగ్రెస్ పార్టీ టికెట్ ఎవరికి ఇస్తుందో వారికే నిజాంపేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పూర్తిగా మద్దతుగా ఉండి వారిని భారీ మెజారిటీతో గెలిపించుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు దాత్రిక మారుతి,పట్టణ అధ్యక్షులు నసీరుద్దీన్,మండల సేవాదళ్అధ్యక్షులు ముత్యాల మధుసూదన్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

చిట్కుల్ కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన ఏఈఓ

నవతెలంగాణ-చిలిపిచేడ్

మండలంలోని సోమక్కపేట్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చిట్కుల్ కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం ఏఈవో రమ్య సందర్శించారు. ఈ సందర్భంగా ఏఈఓ రమ్య మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో ప్రతి ఒక్క రైతు ధాన్యం తేమ 17 శాతం ఉండేలా చూసుకోవాలన్నారు. ధాన్యాన్ని తీసుకువచ్చిన రైతులకు అవగాహన కల్పించి మ్యాచర్ శాతం పొల్లు తదితర అంశాలను పరిశీలించిన తర్వాత కొనుగోలు చేయాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో బాలకృష్ణ, బాలయ్య, కుమారస్వామి, శ్రీను తదితరులు పాల్గొన్నారు...

దళిత జర్నలిస్టు దేవయ్యకు న్యాయం చేయాలి

నవతెలంగాణ - నిజాంపేట

దళిత జర్నలిస్టు మెదక్ పట్టణానికి చెందిన దేవయ్యకు న్యాయం చేయాలని నిజాంపేట మండల మాల మహానాడు అధ్యక్షుడు బండారు చంద్రయ్య అన్నారు మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ గత ప్రభుత్వము ఇచ్చిన స్థలాన్ని నేటి బి ఆర్ఎస్ ప్రభుత్వం తీసుకుంటుందని కేవలం దళితుల భూమి తీసుకోవడం ఎంతవరకు సమంజసమన్నారు. రాబోయే రోజులలో బీఆర్ఎస్ ప్రభుత్వానికి దళితులు తగిన రీతిలో బుద్ధి చెప్తారని పేర్కొన్నారు మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి కల్పించుకొని దళిత జర్నలిస్టు దేవయ్యకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

క్రీడాకారులు జిల్లా రాష్ట్రస్థాయిలో రాణించాలి

నవతెలంగాణ-చిలిపిచేడ్

మండల స్థాయిలో నిర్వహించిన సీఎం క్రీడల ఆటల పోటీలలో గెలుపొందిన క్రీడాకారులు జిల్లా రాష్ట్రస్థాయిలో పాల్గొని విజయం సాధించాలని మండల నాయకులు, అధికారులు సూచించారు. చిలిపిచెడ్ మండలంలోని సీఎం కప్ గెలుపొందిన క్రీడాకారులకు శుక్రవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బహుమతులు, సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా వాలీబాల్‌లో శిలాంపల్లి ప్రథమ, ఫైజాబాద్ ద్వితీయ బహుమతి, కబడ్డీలో చిలిపిచెడ్ ప్రథమ, చిలిపిచెడ్ ద్వితీయ బహుమతులు సాధించింది. ఖోఖోలో సోమక్కపేట్ ప్రథమ, చిలిపిచెడ్ ద్వితీయ బహుమతి సాధించింది. గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు సర్టిఫికెట్లు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షురాలు లక్ష్మీ దుర్గా రెడ్డి,ఎంపీడీవో శశి ప్రభ, తాహాశిల్దార్ ముసాదిక్, ఎస్సై మహ్మద్ గౌస్, ఎంపీఓ కృష్ణమోహన్, ఏపీఓ శ్యామ్, చిలప్ చెడ్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు విఠల్, శిలంపల్లి సర్పంచ్ కవిత ముకుందా రెడ్డి, పంచాయతీ సెక్రటరీలు కృష్ణ, యాదగిరి, జూనియర్ అసిస్టెంట్లు బిక్షపతి, రమేష్, భూమయ్య, జగన్, గెలుపొందిన క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.



నాసిరకం విత్తనాలు అమ్మితే లైసెన్సులు రద్దు చేస్తాం



నవతెలంగాణ-కొల్చారం

ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు నకిలీ విత్తనాలు, ఎరువులు, నాసిరకం పురుగు మందులను అమ్ముతూ రైతులను మోసం చేసే వారిపై కఠిన చర్యలతోపాటు లైసెన్సులు రద్దు చేస్తామని కౌడిపల్లి ఏడిఎ పద్మ, ఏవో స్వేత కుమారి, ఎస్సై శ్రీనివాస్ గౌడ్‌లు అన్నారు. శుక్రవారం కొల్చారం మండలంలోని పోతంశెట్టిపల్లి ఫర్టిలైజర్ దుకాణాలను సంయుక్తంగా కలిసి తనిఖీలు నిర్వహించారు. అనంతరం స్థానిక రైతు వేదికలో ఫర్టిలైజర్ దుకాణ దారులతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. రైతు దేశానికి వెన్నెముక అని, రైతును మోసం చేస్తే దేశాన్ని మోసం చేసినట్లే అని పేర్కొన్నారు. నాసిరకం విత్తనాలు అమ్మినా, రైతును మోసం చేయాలని చూసినా సహించేది లేదన్నారు. అలాగే రైతులు నష్టపోకుండా ఉండాలంటే, వ్యవసాయ శాఖ అధికారులు ధ్రువీకరించిన విత్తనాలను మాత్రమే కొనుగోలు చేయాలని రైతులకు సూచించారు. నకిలీ విత్తనాలను పూర్తిస్థాయిలో నిర్మూలించడానికి ప్రత్యేక కార్యాచరణ ఏర్పాటు చేశామని తెలిపారు. గ్రామాల్లో ఎవరైనా తక్కువ ధరకు పత్తి విత్తనాలు కానీ ఇంకా ఏమైనా విత్తనాలు కానీ ఇస్తామని మాయమాటలు చెప్పి విక్రయించడానికి వచ్చిన వారి వివరాలను తెలియజేయాలన్నారు.

తూకంలో మోసం జరిగితే చర్యలు తీసుకుంటాం

తహశీల్దార్ చంద్రశేఖర్ రావు



నవతెలంగాణ- కొల్చారం

తూకంలో మోసం జరిగితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కొల్చారం తహశీల్దార్ చంద్రశేఖర్ రావు అన్నారు. శుక్రవారం కొల్చారం మండలంలోని రంగంపేట, వరిగుంతం ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేశారు. అనంతరం దుంపలకుంటలోని బాలాజీ రైస్ మిల్ ను సందర్శించి ధాన్యం నిల్వను పరిశీలించరు. అనంతరం తహశీల్దార్ మాట్లాడుతూ ధాన్యం తూకంలో ఎలాంటి మోసాలకు పాల్పడిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అదేవిధంగా కొనుగోలు కేంద్రాల నుంచి వచ్చిన లారీలను రైస్ మిల్ యజమానులు వెనివెంటనే ధాన్యాన్ని అన్లోడింగ్ చేసుకోవాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లో లోడింగ్, అన్లోడింగ్‌లో జాప్యం జరగకుండా చూసుకోవాలన్నారు. ఆయన వెంట సీఈఓ నవీన్ తదితరులు ఉన్నారు.

బగలాముఖి శక్తిపీఠంలో అన్నదానం

జడ్పీటీసీ ఆధ్వర్యంలో ప్రతి అమావాస్య రోజున అన్నదానం.
అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే, ఎంపీ

నవ తెలంగాణ-నర్సాపూర్

అత్యంత శక్తిపీఠాలలో ఒకటైన శివ్వంపేట బగలాముఖీ శక్తిపీఠంలో అమావాస్య పర్వదినం సందర్భంగా శుక్రవారం స్థలదాతలు పబ్బ రమేష్ గుప్త - స్వరూప దంపతులు, జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్త - స్వాతి దంపతులు అమ్మవారి భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అమ్మవారి శక్తిపీఠంలో జరిగిన అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని పబ్బ రమేష్ గుప్త కుటుంబం నిర్వహించగా మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి, నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్ రెడ్డి చేతుల మీదుగా అమ్మవారి ఉపాసకులు బ్రహ్మర్షి శాస్త్రుల వెంకటేశ్వర శర్మ, ట్రస్ట్ సభ్యులు, హైకోర్టు న్యాయవాది శివకుమార్ గౌడ్, సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ మెదక్ జిల్లాలో అమ్మవారి శక్తిపీఠం వెలువడం ఎన్నో జన్మల పుణ్యఫలమణి, ఇక్కడికి వచ్చే భక్తులకు తమ స్వంత డబ్బులతో జడ్పీటీసీ మహేష్ గుప్త కుటుంబ సభ్యులు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని ఆయన అన్నారు. ఎమ్మెల్యే మదన్ రెడ్డి మాట్లాడుతూ నిత్యం పూజలందుకుంటున్న శివ్వంపేట బగలాముఖీ శక్తిపీఠం నిర్మాణానికి స్థలాన్ని అందించడమే కాకుండా, అందుకు అవసరమైన నిధులను తన స్నేహితుల ద్వారా సమకూర్చిన మాజీ సర్పంచ్ రమేష్ గుప్త, జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్త కుటుంబం దివంగత పబ్బ అంజయ్య - రామవ్వ జ్ఞాపకార్థం అమ్మవారి భక్తులకు ప్రతి అమావాస్య రోజున అన్నదానం కార్యక్రమం నిర్వహించడం గొప్పదని ఆయన అన్నారు. అనంతరం బగలాముఖీ ట్రస్ట్ ఆధ్వర్యంలో జడ్పీటీసీ చేతుల మీదుగా ముఖ్య అతిథులను అమ్మవారి



శాలువాలతో ఘనంగా సన్మానించారు. అంతకు ముందు అమావాస్య సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు, హరిద్రార్చన, అభిషేకం, మహమంత్ర హోవనము నిర్వహించడం జరిగినది.



అమ్మవారి చల్లని దీవెనలు ఎల్లపుడు ఉండాలి

అమ్మవారి ఉపాసకులు బ్రహ్మర్షి వెంకటేశ్వర శర్మ.

శివ్వంపేట బగలాముఖీ శక్తిపీఠంలో బగలాముఖీ అమ్మవారి దర్శన భాగ్యం కోసం వచ్చే భక్తుల కోసం మాజీ సర్పంచ్ పబ్బ రమేష్ గుప్త కుటుంబం ప్రతి అమావాస్య పర్వదినం రోజున అన్నదానం నిర్వహించడం శుభసూచకం. భక్తులకు అన్నప్రసాద వితరణ కోసం ముందుకు వచ్చిన జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్త కుటుంబానికి అమ్మవారి చల్లని దీవెనలు ప్రతినిత్యం ఉండాలని బగలాముఖీ అమ్మవారిని వేడుకుంటున్నామన్నారు.

బగలాముఖీ ట్రస్ట్ తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు

ట్రస్ట్ సభ్యులు జిన్నారం పెద్దగౌని శివకుమార్ గౌడ్

బగలాముఖీ ట్రస్ట్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో నిర్మించిన బగలాముఖీ శక్తిపీఠంలో ప్రతి అమావాస్య రోజున తమ స్వంత డబ్బులతో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ముందుకు వచ్చిన మాజీ సర్పంచ్ పబ్బ రమేష్ గుప్త కుటుంబానికి బగలాముఖీ ట్రస్ట్ తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం. ట్రస్ట్ ఆధ్వర్యంలో కూడ మరిన్ని సేవాకార్యక్రమాలను చేపడతామన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ చైర్మన్ చంద్రాగౌడ్, పీఏసీఎస్ చైర్మన్ వెంకట్రాంరెడ్డి, వైస్ చైర్మన్ నాయిని వేణుగోపాల్ రెడ్డి, ఆత్మకమిటీ చైర్మన్ గొర్రె వెంకట్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు రమణ గౌడ్, శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ పైడి శ్రీధర్ గుప్త, సర్పంచులు పత్రాల శ్రీనివాస్ గౌడ్, బాలమణి నరేందర్, గొల్ల చంద్రకళ శ్రీశైలం యాదవ్, కన్నారం దుర్గేష్, ఏనుగు సుధాకర్ రెడ్డి, ఆలేటి శ్రీనివాస్ రెడ్డి, ఏనుగు అశోక్ రెడ్డి, ఎంపీటీసీ ఆకుల ఇందిర శ్రీనివాస్, అమ్మవారి భక్తులు, శివ్వంపేట గ్రామస్తులు పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

మండల ప్రత్యేక అధికారి జనుల నాయక్



నవ తెలంగాణ టేక్మాల్

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే ఎలాంటి రోగాలు రావని మండల ప్రత్యేక అధికారి జమ్లా నాయక్ అన్నారు. గురువారం టేక్మాల్ గ్రామ పంచాయతీ పరిధి గొల్లగూడెం గ్రామంలో స్పెషల్ డ్రైవ్ ప్రోగ్రాం లో భాగంగా పారిశుద్ధ్య కార్యక్రమాన్ని ప్రారంభించారు. గ్రామంలోని ప్రతి ఇంటి ఇంటికి తిరిగి ప్రజలకు అవగాహన, కలిగించిన మండల ప్రత్యేక అధికారి జేమ్లా నాయక్, ఎంపివో రియాజొద్దిన్ పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు రానున్న వర్షకాలంలో ఎలాంటి ఆరోగ్య సమస్యలు రాకుండా స్పెషల్ డ్రైవ్ ప్రోగ్రాం భాగంగా ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. అనంతరం గ్రామంలోని ఐకేపీ వరి కొనుగోలు సెంటర్ ను తనిఖీ చేసి రైతులను, ఐకేపీ సెంటర్ సిబ్బందిని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రాబోయే రెండు రోజుల్లో వర్షాలు ఉన్నందున వరి ధాన్యం తడిసి రైతులు నష్టపోతారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ ఈవో కమల, ఐకేపీ సిసి దుర్గా గౌడ్, పంచాయతీ కార్యదర్శి,హజ్మీర్, అంగన్వాడీ టీచర్ నర్సమ్మ, ఆశా వర్కర్లు రైతులు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



నవ తెలంగాణ-నర్సాపూర్
మండల కేంద్రానికి చెందిన బాసంపల్లి బాలేష్ గౌడ్ గత కొన్ని రోజులుగా పక్షవాతంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న జిల్లా ఆర్థిక, ప్రణాళిక సంఘం సభ్యులు, శివ్వంపేట జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్త శుక్రవారం పరామర్శించి, రూ.10 వేల ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ మహేష్ గుప్త మాట్లాడుతూ బాధిత కుటుంబాలకు తనవంతు సహకారం తప్పకుండ అందిస్తానని, బాలేష్ గౌడ్ కుటుంబానికి మరింత సహకారం తప్పకుండ అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్, ఆత్మ కమిటీ డైరెక్టర్ వంజరి కొండల్, బాసంపల్లి పోచగౌడ్, పంబజ్ల సంతోష్, దొడ్ల అశోక్, పత్రాల త్రినేష్ గౌడ్, నర్సింహా గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థి కుమార్తె వైద్య చికిత్సకు తోటి విద్యార్థులు ఆర్థిక సాయం



నవతెలంగాణ-చేర్యాల:
చేర్యాల పట్టణం పదవ తరగతి 1988-89 బ్యాచ్ కు చెందిన భూమిగారి జనార్దన్ కూతురు వైద్య చికిత్సకు అందుబాటులో ఉన్న పూర్వ విద్యార్థులు శుక్రవారం రూ. 28వేల నగదు, 25 కిలోల బియ్యంతో పాటు నెల రోజులకు సరిపడే నిత్యావసర సరుకులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు బచ్చు మురళి, మమ్మద్ రఫత్ ఉమర్, బుట్టి సత్యనారాయణ, అంబటి అంజయ్య, కర్రోల్ల నవజీవన్, బర్రె యాదిరెడ్డి, బొడ్డు దేవదాస్, పచ్చిమడ్ల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

కుల వృత్తులను ఆదుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం



నవ తెలంగాణ-సిద్దిపేట
కుల వృతులను నమ్ముకొని జీవిస్తున్న వారిని కాపాడేలా, ఆర్థికంగా బలోపేతం చేస్తామని రజక కుటుంబానికి లక్ష రూపాయలు ప్రకటించిన ముఖ్యమంత్రి కెసిఆర్, ఆర్థికశాఖ మంత్రి హరీష్ రావులకు కృతజ్ఞతలు తెలిపారు. 35వార్డు కౌన్సిలర్ భూంపల్లి శ్రీలత శ్రీహరి అన్నారు. శుక్రవారం సీఎం , మంత్రి చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు కనకయ్య, బి.కనకయ్య , సాయిలు, అంజయ్య, మురళి, శ్రీనివాస్, కనకయ్య, లక్ష్మన్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పేద ప్రజల కోసం ఎల్లవేళలా కృషి చేస్తున్న ఎమ్మెల్యే



నవతెలంగాణ-తొగుట
పేద ప్రజలకు అందుబాటులో ఉంటూ ఎమ్మెల్యేకు కృతజ్ఞతలని బీజేపీ సీనియర్ నాయకుడు విభీషన్ రెడ్డి, ఉప సర్పంచ్ శ్రీకాంత్ రెడ్డిలు అన్నారు.శుక్రవారం దుబ్బాక ఎమ్మెల్యే మాధవనేని రఘు నందన్ రావు సహకారంతో గుడికందుల గ్రామానికి చెందిన జె.రమ్యకు రూ.12 వేల సీఎం ఆర్ఎఫ్ చెక్కు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే దుబ్బాక నియోజక వర్గంలో పేద ప్రజలకు అందుబాటులో వుంటూ ప్రజా సేవలో ఉంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మహేందర్, బీజేవైఎం జిల్లా కార్యదర్శి నవీన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం



నవతెలంగాణ-తొగుట
నిరుపేద అయిన ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ అసోసియేషన్ సభ్యుడికి ఆర్థిక సహాయం అందజేసినట్లు మండల యూనియన్ సభ్యులు తెలిపారు. .శుక్రవారం మండల కేంద్రానికి చెందిన ఫోటో,వీడియో గ్రాఫర్ యూని యన్ సభ్యులు దుర్గాప్రసాద్ గత వారం కార్యక్రమానికి వెళ్తూ ప్రమాదానికి గురయ్యాడు. వాహన ప్రమాదంలో తీవ్ర గాయలపాలయ్యాడు. సభ్యులందరు కలిసి తోటి మిత్రునికి సహకారం అందించాలనే ఉద్దేశ్యంతో రూ.10 వేలు, 50 కిలోల బియ్యం అందించారు. అనంతరం వారు మాట్లా డుతూ మిగతా సిద్దిపేట జిల్లా, మండల సభ్యులు స్పందించి వారికి తగిన సాయం అందించగలరని కోరుతున్నామన్నారు. ఫోన్ పే,గూగుల్ పే (9885479987, 9908581465.) ద్వారా సకాలంలో స్పందించి తగు సహాయం చేయాలని కోరారు.

సీఎం కేసీఆర్‌కు పాలాభిషేకం చేసిన వీఆర్ఏలు











నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్
వీఆర్ఏలను క్రమబద్ధీకరణ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. శుక్రవారం గజ్వేల్ మున్సిపల్ పరిధిలో ని ప్రజ్ఞాపూర్ లో విఆర్ ఏ లు సీఎం కేసీఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు.ఎన్నో ఏళ్లుగా శ్రమించిన ఏ ప్రభుత్వం తమను పట్టించుకోకుండా పాలన కొనసాగించారని ఆవేదన వ్యక్తంచేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం కేసీఆర్ విఆర్ఏ ల శ్రమను గుర్తించి చేయూత అందించారని సంతోషం వ్యక్తం చేశారు. క్యాబినెట్ మీటింగ్‌లో వీఆర్ఏలను రెగ్యులరైజ్ చేస్తూ క్యాబినెట్‌లో ఆమోదం తెలపడంతో హర్షం వ్యక్తం చేశారు. గజ్వేల్ డివిజన్‌లోని అంబేద్కర్ సర్కిల్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి మంత్రులు కేటీఆర్, హరీశ్ రావు, చిత్రపటాలకు పాలాభిషేకం చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు నీరుడి ఆంజనేయులు,ఎర్ర రఘువరన్, పేరుక శ్రీనివాస్, యాదగిరి,వెంకట్ నర్సయ్య,నగేష్, నవీన్, రవీందర్, బిక్షపతి, అన్ని మండలాల వీఆర్ఏ లు పాల్గొన్నారు.

నవతెలంగాణ-నంగునూరు
విఆర్ఏలకు పే స్కేల్, క్రమబద్ధీకరణ చేస్తామని కేబినేట్ ఆమోదించిన సందర్భంగా ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు, ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు చిత్ర పటాలకు శుక్రవారం నంగునూరు మండల విఆర్ఏలు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మండల రెవిన్యూ సహాయ కుల సంఘం అధ్యక్షుడు పంగ మల్లేష్, ఉపాధ్యక్షుడు నలుమాల వెంకటేష్, ప్రధాన కార్యదర్శి శ్రీరాముల మల్లేశం, కోశాధికారి పిల్లి నరేష్, జేఏసీ సభ్యులు పిల్లి రాజు,చింతల రాజు,బిల్లం జోగులు, గౌరబోయిన శ్యామల, గౌరబోయిన అబ్బయ్య,గౌరబోయిన భూపతి,పిల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు.

నవతెలంగాణ-జగదేవపూర్
జగదేవపూర్ మండల కేంద్రంలో గల స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో విఆర్ఏల సంఘము ఆధ్వర్యంలో శుక్రవారం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం విఆర్ఏ లను రెగులర్ చేస్తున్నట్లు సచివాలయంలో వారి ఫైలు పై సంతకం చేయడంతో విఆర్ ఏ లు ఆయన చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ముఖ్యాతిధిగా రాష్ట్ర పారెస్టు కార్పోరేషన్ చైర్మెన్ వంటేరు ప్రతాప్ రెడ్డి హాజరయ్యారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ మాట మీద ఉండే వ్యక్తి అని అన్నారు. కష్టాలు తెలిసిన వ్యక్తి కేసీఆర్ అని కొనియాడారు. విఆర్ఏ కష్టసుఖాలు తెలిసిన వ్యక్తే అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి బాలేశం గౌడ్ బిఆరెస్ మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, స్థానిక ఎంపిటిసి కవిత శ్రీనివాస్ రెడ్డి, ఎంపిటిసి ల ఫోరమ్ జిల్లా అధ్యక్షుడు కిరణ్ గౌడ్ బిఆరెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు నాగరాజు, ఉపసర్పంచ్ ల ఫోరమ్ మండల అధ్యక్షుడు బింగి మల్లేష్, మాజీ సర్పంచ్ కర్ణాకర్, నాయకులు బాలరాజు, వెంకట్ రెడ్డి, బండ శ్రీను, కళ్యాణ్, వేణుగోపాల్ రెడ్డి, కొంపల్లి శ్రీనివాస్, మహేష్, బాలకృష్ణ, విఆర్ఏ ల సంఘము మండల అధ్యక్షుడు మన్నే సత్యం , సంఘము నాయకులు శ్రీను, గణేష్, నర్సింలు తదితరులు ఉన్నారు.

నవ తెలంగాణ సిద్దిపేట అర్బన్
ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి తమకు కనీస గౌరవం కల్పించిన ముఖ్యమంత్రి కేసీఆర్ మంత్రి హరీష్ రావులకు తాము ఎప్పుడూ రుణపడి ఉంటామని వీఆర్ఏల సంఘం జిల్లా అధ్యక్షులు ఐరేని రవీందర్ అన్నారు. శుక్రవారం వీఆర్ఏల ఆధ్వర్యంలో సిద్దిపేటలో ముఖ్యమంత్రి కేసీఆర్ మంత్రి హరీష్ రావు చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. అనంతరం స్వీట్లు పంచుకొని సంతోషాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ తమపై నమ్మకంతో ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించినందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు. కార్యక్రమంలో మద్దెల రవి, కరుణాకర్, మల్లేశం, రామలింగం,బాలయ్య, మాధవి, సుజాత, రజిత ,శ్వేత ,సునీత, జమున, భవాని ,కవిత, బాలమల్లు, సమ్మయ్య ,రాజు పాల్గొన్నారు.

నవతెలంగాణ-ములుగు
క్యాబినెట్ మీటింగ్లో వీఆర్ఏలను రెగ్యులరైజ్ చేస్తూ క్యాబినెట్‌లో ఆమోదం తెలపడంతో హర్షం వ్యక్తం చేస్తూ గజ్వేల్ డివిజన్‌లోని అంబేద్కర్ సర్కిల్లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి కెసిఆర్, కేటీఆర్, హరీష్ రావు చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. డివిజన్ అధ్యక్షులు నీరుడి ఆంజనేయులు ఎర్ర రఘువరన్ పేరుకా ,శ్రీనివాస్ యాదగిర వెంకట్ నర్సయ్య నగేష్ నవీన్ రవీందర్ బిక్షపతి అన్ని మండలాల వీఆర్ఏ లు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం







నవతెలంగాణ-చేర్యాల : మండల పరిధిలోని వీరన్న పేట గ్రామానికి చెందిన నిరుపేద జ్రాప్రు సునీత ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్ బాధిత కుటుంబ సభ్యులను శుక్రవారం పరామర్శించారు. అనంతరం ఆ కుటుంబ సభ్యులకు రూ.10 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఎలికట్టె శివశంకర్ గౌడ్, బొందుగుల కిష్టయ్య, ఆరెల్ల విద్యాసాగర్, ఆరెల్ల శ్రీనివాస్, బొందుగుల సత్యనారాయణ, ఆరెల్ల వీరమల్లు, జ్రాప్రు మురళి, బొందుగుల రాములు, కేసరి నరసింహులు, కొండాపురం మధు, కొమ్ము శ్రీనివాస్, బంగారిగళ్ల కిరణ్, అన్వర్ పాషా, గూడెపులక్ష్మణ్, ఉదయ్, వేణు, రాజు,అజయ్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-తొగుట : మండలంలోని పెద్ద మాసాన్ పల్లి ఆదర్శనగర్ (వడ్డెర కాలనీ)కి చెందిన బోదను బాలయ్య 14వ తేదీన మృతి చెందాడు. విషయం తెలుసుకున్న పెద్ద మాసానుపల్లి సేవా కమిటీ ఆధ్వర్యంలో మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.5 వేలు ఆర్థిక సహాయం చేశారు.

నవతెలంగాణ-జగదేవపూర్ : జగదేవపూర్ మండల పరిదిలోని పలుగుగడ్డ గ్రామానికి చెందిన అరుముల్ల ఎల్లమ్మ (65) అనారోగ్యంతో గత కొద్దిరోజుల క్రితం మృతి చెందారు. కాగా శుక్రవారం నాడు వారి కుటుంబ సభ్యులను బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు పిట్టల అంజయ్య అధ్వర్యంలో గ్రామ బిఆరెస్ కార్యకర్తలు అందరూ కలిసి రూ.5 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమములో గ్రామ సర్పంచ్ శ్రీపతి రాజేశ్వరి రవి, వార్డు సభ్యులు గువ్వ కుమార్, కో ఆప్షన్ సభ్యులు నర్రా కనకయ్య,గువ్వ రమేష్, మందాపూర్ ఉప సర్పంచ్ లింగాల ముత్యం, పలుగుగడ్డ బిఆరెస్ గ్రామ ఉపాధ్యక్షులు కనకయ్య, గ్రామ ముదిరాజ్ సంఘం యూత్ అధ్యక్షులు నాగరాజు, బిఆరెస్ బి సి సెల్ అధ్యక్షుడు చెక్కల కరుణాకర్, బిఆరెస్ గ్రామ రైతు అధ్యక్షులు వెంకటయ్య, బిఆరెస్ గ్రామ శాఖ మాజీ యూత్ అధ్యక్షులు కృష్ణ , గ్రామ పెద్ద మనిషి నర్సింహులు, ఫీల్డ్ అసిస్టెంట్ నర్సింహులు, రమేష్, ఆర్ ఎమ్ పి కనకయ్య , స్వామి, రామచంద్రం , రాజయ్య, రామచంద్రం , కనకయ్య, రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.

సింఎం కప్ ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్

నవ తెలంగాణ-సిద్దిపేట : సిఎం కప్ జిల్లా స్థాయి క్రీడలపోటీలలో భాగంగా పట్టణంలోని ప్రభుత్వ డిగ్రి కళాశాల మైదానంలో ఈ నెల 22 నుండి 24 వరకు 3రోజులు పాటు క్రీడలను నిర్వహించడానికి కావలసిన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ క్షేత్ర స్థాయిలో శుక్రవారం పరిశీలించారు. ఈ క్రీడలలో 7 రకాల ఆటలను నిర్వహించనున్నట్లు డివైఎస్ఓ నాగేందర్ కలెక్టర్‌కు తెలిపారు. ఏర్పాట్లు మొత్తం 21 సాయంత్రంలోపు పూర్తి చేయ్యాలన్నారు. ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని మునిసిపల్ కమిషనర్ సంపత్ కుమార్, జిల్లా వైద్యాధికారి డా. కాశీనాథ్, పోలీస్ అధికారులకు సూచించారు. సైన్ బోర్డు లు పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ , జిల్లా అధికారులు పాల్గొన్నారు.

చైర్ పర్సన్ స్థానంలో ఆమె భర్త పెత్తనం

నవ తెలంగాణ - సిద్దిపేట : మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల స్థానంలో ఆమె భర్త రాజనర్సు పెత్తనం చెలాయిస్తున్నారని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ ఆరోపించారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ పట్టణంలోని పలు మున్సిపల్ వార్డుల్లో నెల కొన్న సమస్యలపై మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల దృష్టికి తీసుకెళ్దాం అనుకుంటే ఆమె కార్యాలయంలో గత కొన్ని రోజులుగా కనిపించడం లేదన్నారు. దీనిపై స్థానిక మంత్రి ప్రజలకు ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గాయసుద్దీన్ , హస్సుద్దీన్, ప్రేమ్ పాల్గొన్నారు.

సమ్మె నోటీసు అందజేసిన రేషన్ డీలర్

నవతెలంగాణ కొండపాక : జూన్ 5 వరకు కనీస గౌరవ వేతనం ప్రకటించకుంటే జూన్ 5 నుంచి రేషన్ డీలర్ల నిరవధిక సమ్మె చేపడుతామని జిల్లా అధ్యక్షులు కూర ప్రకాష్ తెలిపారు. శుక్రవారం రోజున జిల్లా అడిషనల్ కలెక్టర్, పౌరసరఫరాల అధికారికి సమ్మె నోటీసు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సెక్రెటరీ బొజ్జ నరేందర్ సిద్దిపేట జిల్లా గౌరవ అధ్యక్షులు మంద లక్ష్మారెడ్డి తెలంగాణ రాష్ట్ర రేషన్ డీలర్ల ఉపాధ్యక్షులు వంగరి నాగరాజ్ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు నంద కిషోర్ డీలర్లు కే సత్యనారాయణ, గంప ప్రేమలత , చింత సందీప్ శ్రీనివాస్ ,గోపాల్ ,సంకీర్తి రెడ్డి, కొడితే వాళ్ళ శ్రీనివాస్ ,పి జ్యోతి ,నాయకం స్వప్న ,నాగేందర్ , కెమ్మ సారం లక్ష్మి అశోక్ , కెమ్మ సారం మల్లేశం, కెమ్మ సారం పోచయ్య, కొమ్మ చంద్రశేఖర్, కొండపాక మండలం బుస శ్రీనివాస్, బాబురావు, లక్ష్మయ్య, లాల్ ,కనకయ్య, లక్ష్మయ్య, యాదమ్మరావు స్వామి, కే శ్రీనివాస్ , వెంకటయ్య ,ఎల్లోజి నరేందర్, బాలమల్లు ,మిరుదొడ్డి మండలం అధ్యక్షులు జూలూరి నాగభూషణం, రాజయ్య , అక్బర్పేట భూంపల్లి మండల అధ్యక్షులు ఆరుట్ల నారాయణ రెడ్డి, స్వామి , నర్సింలు, డీలర్ పప్పుల నరేందర్, పాల్గొన్నారు